**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

A.P VISION TV
**టీవీ రిపోర్టర్లు కావలెను**
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 15-08-2025 | సంపుటి : 11 | సంచిక : 191 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

## కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు
## జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం




అమరావతి,ఆగస్ట్14: రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.




# టీడీపీ ఖాతాలో జడ్పీటీసీలు.. వైసీపీకి హైకోర్టు షాక్

అమరావతి, ఆగస్టు 14: వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ అగ్రనాయకత్వానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మరోసారి షాక్ ఇచ్చింది. పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించిన వైసీపీ దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను ఇవాళ (గురువారం) ఏపీ హైకోర్టు కొట్టివేసింది. పులివెందులలో 15, ఒంటిమిట్టలోని 30 జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలంటూ ఏపీ హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసిది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉపఎన్నిక రీపోలింగ్ అంశంపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేసింది. అయితే ఈసీ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని పేర్కొంది.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీలకు ఉపఎన్నికను ఆగస్టు 12వ తేదీన నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పులివెందుల టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో విజయం




సాధించారు. అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

# పులివెందుల్లో ప్రజా తీర్పు వెలువడింది : పవన్ కళ్యాణ్



అమరావతి: పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ ఘన విజయంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. జెడ్పీటీసీ ఉప ఎన్నికల విజేతలకు అభినందనలు తెలిపారు. పులి వెందుల, ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యయుత పోటీ ద్వారా అసలైన ప్రజా తీర్పు వెలువడిందని ఆయన స్పష్టం చేశారు.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరచిన తెలుగుదేశం అభ్యర్థులు సాధించిన విజయం కచ్చితంగా ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని పవన్ కళ్యాణ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయా మండలాల్లో విజయం సాధించిన లతారెడ్డి, ముద్దుకృష్ణా రెడ్డిలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో.. కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదని గుర్తు చేశారు. నామినేషన్ వేద్దామనుకున్న వారిపై వైసీపీ నేతలు దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు.ఎన్నికల్లో ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ.. ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చని పవన్ కళ్యాణ్ వివరించారు. పులివెందులలో పోటీ ఉండటం వల్లే.. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్ళి తమ తీర్పు వెల్లడించారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఇప్పటి వరకూ ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీలో లేకుండా చేసుకుంటూ వచ్చారని మండిపడ్డారు.

# పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల విజయంపై టీడీపీ నేతల హర్షం..




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. రెండు స్థానాలను భారీ మెజార్టీతో టీడీపీ కైవసం చేసుకుంది. ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై 30 ఏళ్ల తర్వాత టీడీపీ తన జెండా ఎగరవేసింది. దీంతో పార్టీ అగ్రనేతలతో సహా ప్రతి ఒక్కరూ.. సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాస్వామ్యం గెలిచింది.. లోకేశ్** ఈ నేపథ్యంలో టీడీపీ ఘన విజయంపై ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు వెనుకబడిన తనాన్ని వదిలి అభివృద్ధిని కోరుకున్నారని తెలిపారు. గడచిన 30 ఏళ్లలో తొలిసారి పులివెందులలో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లభించిందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందిన లతా రెడ్డి, కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించిన స్థానిక ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలను మంత్రి లోకేశ్ తెలియజేశారు.

**నారా భువనేశ్వరి హర్షం..** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో గెలిచిన లతా రెడ్డికి సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఫోన్ చేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచినందుకు లతా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల నిర్వాహణ, ఫలితాలపై ఆరా తీశారు. ఈ విజయం ప్రజాస్వామ్యానికి లభించిన గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూటమి పట్ల ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భువనేశ్వరి దిశానిర్దేశం చేశారు.

**డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు..** పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హర్షం వ్యక్తం చేశారు. ఎప్పుడైతే ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొనగలిగే వాతావరణం వచ్చిందో.. అప్పుడే చాలా పెద్ద విజయం వస్తుందని అంచనా వేశామన్నారు. వైసీపీకి డిపాజిట్ కూడా రాకుండా పులివెందుల్లో కూటమి విజయం సాధించిందని చెప్పుకొచ్చారు. ఈ ఎన్నిక తర్వాత కూడా వైసీపీ నేతలు.. మళ్లీ వస్తున్నాం.. వచ్చిన తర్వాత తోలు తీస్తాం.. సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొస్తామని మాట్లాడటం సమంజసం కాదని కౌంటర్ ఇచ్చారు. కాకులు దూరని కారడవి.. చీమలు దూరని చిట్టడవి పులివెందుల అని మాట్లాడుతుంటారు. అటువంటి చోట బీటెక్ రవి ఉదయించాడని రఘురామ చెప్పుకొచ్చారు.

**మంత్రి అనగాని సత్యప్రసాద్...** ఒకే.. ఒక ఉపఎన్నిక పులివెందులు కోటను బద్దలు కొట్టిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా పులివెందుల, ఒంటిమిట్ట విజయాలపై ఆయన మాట్లాడారు. ఈ ఎన్నిక దశాబ్దాలుగా ఉన్న బానిస సంకెళ్లను తెంచేసిందని తెలిపారు. పులివెందుల గడ్డపై పసుపు జెండా ఎగిరిందని హర్షం వ్యక్తం చేశారు. సొంత ఇలాకాలో (మిగతా 8లో )

# బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

## వాయువ్య దిశగా పయనించే అవకాశం
## తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు
## మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశాలు



(మిగతా 8 లో )

# ప్రజాస్వామ్యం గురించి మీరు మాట్లాడడమా?

## మీరు అసెంబ్లీకి వస్తారా రారో చెప్పండి
## మీవల్ల రెండుప్రశ్నలు వేస్ట్ అవుతున్నాయి
## జగన్ తీరుపై మండిపడ్డ స్పీకర్ అయ్యన్న పాత్రుడు



అమరావతి,ఆగస్ట్14: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అసెంబ్లీకి వస్తారా..? రారా అన్నది స్పష్టత ఇవ్వాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి.. ముందు ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజాస్వామ్య దేవాలయంకు ఆయన ఇచ్చే గౌరవం ఇదేనా? ఆ సభ్యులు ఇచ్చే గౌరవం ఇంతేనా? అని అయ్యన్న ఫైర్ అయ్యారు. వచ్చేనెల 17, 18 నుండి అసెంబ్లీ సమావేశాల జరగవచ్చు అని స్పీకర్ అన్నారు. భారత దేశంలో ఏ పౌరుడు అయినా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే బావుంటుంది.. కానీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే చాలా అసహ్యంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఎన్ని అరాచకాలు జరిగాయి.. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తుందని మాజీ సీఎం ఎలా అంటారు అని నిలదీశారు? ఆ రోజు అక్కడ ఒక్క నామినేషన్ వేయలేదు.. టీవీలో చూశాను సీఎంపై అలా మాట్లాడడం ఏంటి? నీకు మెంటల్ వచ్చిందా..? ఇది పద్దతి కాదు అని హితవుచెప్పారు.. అసలు నీ పార్టీ ఎజెండా ఏంటి..? నీ ఆలోచన ఏంటి? అని ప్రశ్నించారు.. గొప్ప నాయకులే ఓడిపోతారు, గెలుస్తారు.. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ లాంటి నేతలే ఓడిపోయారు.. కానీ, పులివెందులలో ఎప్పుడైనా ఇన్ని నామినేషన్లు వేశారా? అని ప్రశ్నించారు. అంతేకాదు, ఇప్పుడు 11 నామినేషన్లు పడ్డాయని గుర్తుచేశారు. ప్రతి రోజు అసెంబ్లీలో మీ సభ్యుల కోసం 2 ప్రశ్నలు వస్తాయి.. 10 ప్రశ్నల్లో 2 ప్రశ్నలు మీ సభ్యులకు సంఖ్యాపరంగా కేటాయిస్తాం.. అయితే, వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు.. కానీ, ప్రశ్నించడానికి అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ మూలంగా రెండు ప్రశ్నలు వేస్ట్ అవుతున్నాయి.. ఆ రెండు ప్రశ్నలు మీరు రాకపోతే చెప్పండి.. ఆ ప్రశ్నలు మరో పార్టీకి కేటాయిస్తాం అన్నారు. సభ్యులు అందరూ అసెంబ్లీకి రావాలి అని కోరుతున్నా.. మీరు వస్తారా... రారా నాకు క్లారిటీ- ఇవ్వండి.. వీటిపై నేను నిర్ణయం తీసుకోవాలి.. మీ వల్ల ప్రశ్నలు మురిగిపోతున్నాయి అని ఫైర్ అయ్యారు స్పీకర్.. అసెంబ్లీలో చాలా కీలకం ప్రింటింగ్ ప్రెస్.. నేను స్పీకర్ గా వచ్చాక ప్రింటింగ్ ప్రెస్ అన్ని తుప్పు పట్టి ఉన్నాయి. ప్రభుత్వం ఫైనాన్స్ వాళ్లతో మాట్లాడి కొత్త మెషిన్ లు తెచ్చాం.. నూతనంగా వున్న టెక్నాలజీ ఉన్న మెషీన్ తీసుకున్నాం.. నిముషాల్లో (మిగతా 8లో )

# సంపాదకీయం

శుక్రవారం 15-08-2025

## డాగ్ డ్రామాలకు తెరపడినట్టేనా

సుప్రీంకోర్టు తీర్పు ఒక్కటే దేశంలో పెద్ద డ్రామాకు కారణమైపోయిందిదేశరాజధాని ఢిల్లీలో ఒక్క వీధి కుక్క కూడా కన్పించరాదని, షెల్టర్ హోమ్‌లకు తరలించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకంపనలు రేపుతున్నాయి. జంతు ప్రేమికులతో పాటు పలువురు సెలబ్రిటీలు సుప్రీం నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఇది ఆచరణ సాధ్యం కాదన్నారు మాజీ కేంద్ర మంత్రి మేనకాగాంధీ.కుక్క కాట్లు దడ పుట్టిస్తున్న వైనంపై మరోసారి చర్చ మొదలైంది. దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు దిల్లీ ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. దేశ రాజధాని దిల్లీలో దాదాపు 55వేలకుపైగా వీధి కుక్కలు ఉండగా, 5వేల వీధికుక్కల కోసమే షెల్టర్ల ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో 8 వారాల్లోగా డాగ్ షెల్టర్లను ఏర్పాటుచేసే పనిని దిల్లీ మున్సిపల్ వ్యవహారాల విభాగం మొదలుపెట్టింది. కోపంతో, అహేతుకంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలను ఇచ్చిందని జంతుహక్కుల కార్యకర్త, బీజేపీ నాయకురాలు మేనకాగాంధీ విమర్శించారు . తీర్పు ఏమంటుందో కూడా చదవకుండానే కొందరు సెలబ్రిటీలు "ఓహ్ మై గాడ్? డాగీ లవర్స్, రైజ్ అండ్ ప్రొటెస్ట్!" మోడ్‌లోకి వెళ్లిపోయారు. తీర్పు ఏమిటంటే? ఢిల్లీ ఔఅఖీ పరిధిలో వీధి కుక్కలను సురక్షితంగా ప్రత్యేక షెల్టర్లలో ఉంచండి. రోడ్ల మీద తిరగనివ్వకండి. అంతే! కానీ వీరి రియాక్షన్ చూస్తే, సుప్రీంకోర్టు ''ఇవన్నీ ఎగుమతి చేసి మంగళగ్రహానికి పంపించాలి'' అన్నట్లుంది.ఇన్స్టాగ్రామ్ స్టోరీస్, ట్విట్టర్ థ్రెడ్స్, ఫోటోషూట్‌లతో కుక్కల పట్ల తమ "దయ"ని ఎగుమతి చేస్తూ ఉన్నారు. ఎవరో ఒకరు కాఫీ మగ్ పట్టుకుని, పక్కన ఫ్లఫీ కుక్కతో "స్టాప్ కేనైన్ క్రైమ్" అని హ్యాష్‌ట్యాగ్? మరొకరు బ్లాక్ అండ్ వైట్ సెల్ఫీతో "డాగ్స్ ఆర్ పీపుల్ టూ" అంటూ పోస్ట్? ఇంకొకరు ఏకంగా "రేపిస్టుల్ని వదిలేస్తారు, కుక్కల్ని మాత్రం?" అనే హ్యాష్‌ట్యాగ్ వేసి రివల్యూషనరీగా ఫీల్ అవుతున్నారు.ఇళ్లలో పెంచుకునే కుక్కలకే ఈ స్థాయి జాగ్రత్తలు ఉంటే, వీధికుక్కల పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. పిల్లల్ని స్కూల్‌కు పంపేటప్పుడు, ఉదయం జాగింగ్‌కి వెళ్లేటప్పుడు, లేదా పేపర్ తీసుకురావడానికి బయటకు వస్తే, ఒక్కసారిగా "బౌ? బౌ? బౌ?" అంటూ 6 మంది గుంపుగా చుట్టేస్తే వచ్చే ఫీల్‌కి ఈ స్మైల్-పోస్ట్‌లో చోటు ఎక్కడ?"రోడ్డుపై కుక్కలకు ఆహారం పెడితే ఎందుకు ఇంటికి తీసుకెళ్లి పెట్టరని?" ఈ ప్రశ్న విన్న వెంటనే చాలామంది సెలబ్రెటీల నోటి వెంట మాట రాదు.. "ఓ? ఆ? మా ఇంట్లో స్పేస్ లేదు".. "మేము లవ్ చేస్తాం కానీ హ్యాండిల్ చేయలేం" అంటారు. ఇంకొందరు "ఫ్లాట్స్‌లో పెట్స్ అలౌడ్ కాదు" ఇలా సమాధానమిస్తారు. మొత్తానికి వీరందరికీ కుక్కల మీద ప్రేమ ఉంది, కానీ రిమోట్ కంట్రోల్ ప్రేమ.. దూరం నుంచే ఫీల్ అవ్వాలి.ఈ డాగ్-డ్రామా చూస్తుంటే, వీధికుక్కల సమస్య కన్నా వీధి సెలబ్రిటీల సమస్య ఎక్కువగా ఉంది అనిపిస్తుంది. కుక్కల్ని నిజంగా ప్రేమిస్తే? ఒక్కొక్కరు నాలుగు కుక్కలు దత్తత తీసుకుంటే ఔఅఖీలోని సమస్య సాల్వ్ అయిపోతుంది. కానీ అలా చేయటానికి ఎవరికీ టైమ్ లేదు. కుక్కల కోసం కన్నీరు కార్చటానికి మాత్రం టైమ్ కేటాయిస్తారు? ఎందుకంటే అది కెమెరా ఫ్రెండ్లీ కాబట్టి!భారత రాజ్యాంగం చాలా మహోన్నతమైంది. అది మూగజీవాలు, జంతువుల పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. జంతువుల సంక్షేమం, పరిరక్షణతో పాటు, వాటికి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలకు కేటాయిస్తున్నామని రాజ్యాంగంలోని ఆర్టికల్ 246(3) చెబుతోంది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ంఃఅ) కార్యక్రమం ద్వారా వీధి కుక్కల నియంత్రణకు స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డబ్ల్యూ), ఆర్టికల్ 246 అంటున్నాయి."కుక్క కాటు కేసులు దేశంలో పెరిగిపోతుండటం ఆందోళనకర అంశం. దీనివల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తీవ్రమైన భయాన్ని వీధి కుక్కలు సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఆపాలి. దిల్లీ, జాతీయ రాజధాని ప్రాంతం (ఔఅఖీ)లోని వీధి కుక్కలను పట్టుకొని, ప్రత్యేకమైన డాగ్ షెల్టర్లకు తరలించాలి. ఇందుకోసం దిల్లీ మున్సిపల్ విభాగం 5వేల డాగ్ షెల్టర్లను 8 వారాల్లోగా ఏర్పాటు చేయాలి. కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన మానవ వనరులను, పశు వైద్యులను సమకూర్చుకోవాలి. డాగ్ షెల్టర్లు వేదికగా దీర్ఘకాలం పాటు కుక్కల పోషణ కోసం ఏర్పాట్లు చేయాలి. ఆసక్తి కలిగిన వారికి వాటిని దత్తత ఇచ్చే ప్రణాళికలను సైతం సిద్ధం చేసుకోవాలి" అని తాజాగా సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.మనదేశంలో నిత్యం ఎంతోమందిని వీధికుక్కలు కరుస్తున్నాయి. అవి కరవడంతో కొందరు రేబిస్ వ్యాధి బారినపడుతున్నారు. మరికొందరు సకాలంలో చికిత్స అందక చనిపోతున్నారు. పలువురు తీవ్ర గాయాలతో సతమతం అవుతున్నారు. 2022 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం మధ్యకాలంలో భారత్‌లో దాదాపు 89 లక్షలకుపైగా కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. 2022లో 21.8 లక్షలు, 2023లో 30.5 లక్షలు, 2024లో 37.1 లక్షల కుక్క కాటు కేసులు నమోదవడం గమనార్హం. అంటే ఈ కేసులు ఏటా పెరుగుతూపోయాయి. ఆ మూడేళ్లలో దేశంలో ఏకంగా 45 శాతం మేర కుక్కకాటు ఘటనలు పెరిగాయి. 2022-2024 మధ్యకాలంలో అత్యధికంగా కుక్క కాటు కేసులు నమోదైన టాప్-10 రాష్ట్రాల్లో మహారాష్ట్ర (13.5 లక్షలు), తమిళనాడు (12.8 లక్షలు), గుజరాత్(8.40 లక్షలు), కర్ణాటక(7.57 లక్షలు), ఆంధ్రప్రదేశ్(6.49 లక్షలు), బిహార్(6.47 లక్షలు), ఉత్తరప్రదేశ్(5.85 లక్షలు), తెలంగాణ(3.33 లక్షలు), రాజస్థాన్ (3.32 లక్షలు), ఒడిశా (3.25 లక్షలు) ఉన్నాయి.2022-2024 మధ్యకాలంలో లద్దాఖ్, మిజోరం, నాగాలాండ్, అండమాన్ నికోబార్‌లలో 10వేలలోపే కుక్కకాటు కేసులు నమోదయ్యాయి.

# తెలివైన వైరస్ డెంగ్యూ



న్యూఢిల్లీ, ఆగస్టు 14 ఢిల్లీ ఎయిమ్స్ శాస్త్రవేత్తలు సాధారణ జ్వరం కంటే డెంగ్యూ వైరస్ శరీరానికి ఎలా హాని చేస్తుందో తెలుసుకోవడానికి పరిశోధనలు చేశారు. డెంగ్యూ శరీర నొప్పి లేదా అధిక జ్వరాన్ని కలిగించడమే కాకుండా, శరీర రక్షణ నిర్మాణాన్ని నెమ్మదిగా బలహీనపరిచే తెలివైన వైరస్ అని చెబుతున్నారు వైద్య నిపుణులు. డెంగ్యూ వైరస్‌ను శరీరం ఎలా గుర్తించి ఆపగలదు, ఈ వైరస్‌ను తొలగించగలదా అనే ప్రశ్న తలెత్తుతుంది.ఇటీవల, న్యూఢిల్లీలోని ఎయిమ్స్ శాస్త్రవేత్తలు డెంగ్యూ వైరస్ శరీరంలో ఉండే ప్రత్యేక ప్రోటీన్ అర్ఎంబిఎక్స్ ను ఎలా ఉపయోగిస్తుందో కనుగొన్నారు. ఈ ప్రోటీన్ డెంగ్యూ వైరస్ పెరగడానికి సహాయపడుతుంది. ఇక్కడ మన రక్షణ వ్యవస్థ పాత్ర పోషిస్తుంది. అంటే, బాహ్య వైరస్‌లు శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించే అణువు. దీనికి ఎంఐఆర్-133జీ అని పేరు పెట్టారు. ఈ అణువు అర్ఎంబిఎక్స్, డెంగ్యూ వైరస్ శరీరం లోపల పెరగకుండా నిరోధిస్తుంది.ఈ పరిశోధన జర్నల్ ఆఫ్ మెడికల్ వైరాలజీలో ప్రచురించడం జరిగింది. ఇది డెంగ్యూ వైరస్ తనను తాను ఎలా ప్రతిబింబిస్తుందో.. ఎంఐఆర్ 133జీ ను ఎలా బలహీనపరుస్తుందో వివరిస్తుంది. ఆ తరువాత అర్ఎంబిఎక్స్ వైరస్లు పెరుగుతాయి. ఇది శరీరంలో జరిగే ఒక రకమైన యుద్ధం, డెంగ్యూ వైరస్ శరీరంపై దాడి చేసిన మొదటి కొన్ని గంటల్లోనే ఇదంతా జరుగుతుంది.ఎయిమ్స్ వైద్యులు దీనిని ఒక పరిశోధన ద్వారా చికిత్స చేశారు. ఇందులో సోకిన కణాలలో ఎంఐఆర్-133జీ అణువుల సంఖ్యను కృత్రిమంగా పెంచారు. దీని కారణంగా డెంగ్యూ వైరస్ పెరగడంలో ఇబ్బంది పడింది.ఎంఐఆర్-133జీ సంఖ్య పెరిగినప్పుడు, వైరస్ తనను తాను సులభంగా ప్రతిరూపం చేసుకోలేకపోయిందని పరిశోధనలో వెల్లడైంది. ఎయిమ్స్ బయోటెక్నాలజీ విభాగం లీడ్ సైంటిస్ట్ డాక్టర్ భూపేంద్ర వర్మ ప్రకారం, మన కణాల లోపల ఒక రకమైన టగ్ ఆఫ్ వార్ ఉంటుంది. డెంగ్యూ వైరస్ ఒక దిశలో లాగుతుంది. తద్వారా అది పెరుగుతుంది. మన శరీరం దానిని ఆపడానికి మరొక దిశలో లాగుతుంది. ఎంఐఆర్133జీ వంటి శరీర రక్షకులకు మనం మద్దతు ఇస్తే, అది ఎక్కువ నష్టం కలిగించే ముందు వైరస్‌ను ఆపవచ్చు. అంటే, ఎంఐఆర్-133జీని పెంచడం లేదా అర్ఎంబిఎక్స్ ని ఆపడం నేర్పితే, డెంగ్యూ వైరస్ ను అరికట్టవచ్చంటున్నారు వైద్యులు.ఈ పరిశోధన నిర్వహించిన శాస్త్రవేత్తలు ఇది ఒక్క క్షణంలో పరిష్కరించగల సమస్య కాదని అన్నారు. దీనికి కొంత సమయం పట్టవచ్చు. డెంగ్యూను నివారించడానికి నిర్దిష్ట ఔషధం లేనందున, లక్షణాలను చూసిన తర్వాతే చికిత్స జరుగుతుంది. కానీ ఈ పరిశోధన ఫలితాలపై దృష్టి పెడితే, వైరస్‌ను ఆపగల ఔషధాన్ని తయారు చేయవచ్చు. ఇది డెంగ్యూ వైరస్‌ను కూడా పూర్తిగా నిర్మూలించగలదు.ఢిల్లీ ఎయిమ్స్ శాస్త్రవేత్తలు సాధారణ జ్వరం కంటే డెంగ్యూ వైరస్ శరీరానికి ఎలా హాని చేస్తుందో తెలుసుకోవడానికి పరిశోధనలు చేశారు. డెంగ్యూ శరీర నొప్పి లేదా అధిక జ్వరాన్ని కలిగించడమే కాకుండా, శరీర రక్షణ నిర్మాణాన్ని నెమ్మదిగా బలహీనపరిచే తెలివైన వైరస్ అని చెబుతున్నారు వైద్య నిపుణులు.

# సుప్రీంతీర్పుపై కిం కర్తవ్యం

### న్యాయనిపుణులతో చర్చలు

హైదరాబాద్, ఆగస్టు 14 రేవంత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత శాసనమండలికి ఎవరిని పంపించాలి చర్చ మొదలైనప్పుడు.. ఆయన మదిలో మిగిలిన తొలి పేరు కోదండరాం.. ఆ తర్వాత ఇతర సమీకరణాల నేపథ్యంలో అలీ ఖాన్ పేరును కూడా ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడానికి పంపించారు. గవర్నర్ మరో మాటకు తావు లేకుండా వారిద్దరిని శాసనమండలి సభ్యులుగా ఎంపిక చేశారు. అయితే వారిద్దరిని ఎందుకు ఎంపిక చేశారని సవాల్ చేస్తూ అప్పట్లోనే భారత రాష్ట్ర సమితి నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.సర్వోన్నత న్యాయస్థానం ఇన్ని రోజులపాటు ఆ ఫిర్యాదును హోల్డ్ లో పెట్టింది. బుధవారం దానికి సంబంధించి విచారణ సాగించింది. ఈ విచారణలో భాగంగా ఇరుపక్షాల వాదనలు విన్న సర్వోన్నత న్యాస్థానం కోదండరాం, అలీ ఖాన్ ను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడం సరి కాదని ధర్మసనం వ్యాఖ్యానించింది. వారి శాసనమండలి సభ్యత్వలను రద్దు చేస్తూ సంచలనమైన తీర్పు ఇచ్చింది. గతంలో శ్రవణ్, సత్యనారాయణ ను గవర్నర్ కూడా లో ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయాలని భారత రాష్ట్ర సమితి ప్రతిపాదించింది. దీనిని గవర్నర్ పరిధిలోకి తీసుకెళ్లింది. అయితే గవర్నర్ దీనిని వ్యతిరేకించారు. ఆ తర్వాత ఎమ్మెల్యేల కోటాలో శ్రవణ్ ఎమ్మెల్సీ అయ్యారు. అప్పట్లో గవర్నర్ తనను ఎమ్మెల్సీగా ఎంపిక చేయకపోవడం పట్ల శ్రవణ్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు కోదండరాం, అలీ ఖాన్ ను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇన్ని రోజులపాటు ఆ పిటిషన్ ను హోల్డ్ లో పెట్టిన సుప్రీంకోర్టు.. బుధవారం భారత రాష్ట్ర సమితి ఊహించిన విధంగా తీర్పు ఇచ్చింది. అంతేకాదు తదుపరి విచారణను వచ్చే నెల 17 కు వాయిదా వేస్తున్నట్టు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో నామినేషన్లు తమ తుది తీర్పుకు లోబడి ఉంటాయని సుప్రీంకోర్టు వెల్లడించింది.ఈ తీర్పు ఒక రకంగా అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బలాంటిది. ఎందుకంటే 2023లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడానికి ప్రధాన కారణాలలో కోదండరాం కూడా ఒకరు. కోదండరాం ఉద్యమ నాయకుడిగా పేరుపొందారు. అయితే ఆయనకు భారత రాష్ట్ర సమితి సముచిత ప్రాధాన్యం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆయన తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలు గుర్తించి ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. ఆయన ఎంపికను ప్రారంభం నుంచి భారత రాష్ట్ర సమితి తప్పుపడుతూనే ఉంది. చివరికి సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. ఏం జరుగుతుందో అనేది ఆసక్తికరంగా మారింది. సెప్టెంబర్ 17న ఈ కేసు కు సంబంధించి తుది తీర్పు వెళ్ళడయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది అనేది చూడాల్సి ఉంది. ఆ రెండు స్థానాలలో నామినేషన్ల దాఖలు తమ తుది తీర్పుకు లోబడి ఉంటాయని సుప్రీంకోర్టు ప్రకటించిన నేపథ్యంలో.. ఆ మార్గదర్శకాలకు అనుకూలంగా ప్రభుత్వం నడుచుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్ పార్టీకి మొట్టికాయ లాంటిదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# 5 రోజుల్లోనే రూ.140 కోట్ల ఆదాయం

హైదరాబాద్, ఆగస్టు 14 తెలంగాణ ఆర్టీసీ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే సుమారు రూ.140 కోట్ల ఆదాయం ఆర్జించింది. రాఖీ పండుగ, వరుసగా 3 రోజులు సెలవులు రావడం ఆర్టీసీకి కలిసి వచ్చింది. మహిళలకు ఉచిత ప్రయాణం ఉండటం వల్ల బస్సుల్లో రద్దీ పెరిగింది. అందుకు తగ్గట్టుగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు వేసింది. సిబ్బందికి సెలవులు రద్దు చేసింది. అలానే ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం పెంచింది. అందుకే ఆర్టీసీకి ఇంత భారీగా ఆదాయం వచ్చింది.టీఎస్ఆర్టీసీ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 5 రోజుల వ్యవధిలోనే 140 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించింది. మరి ఆర్టీసీ ఇంత భారీ ఆదాయం పొందడానికి కారణం ఎంటంటే రాఖీ పౌర్ణమి. అవును రాఖీ పండుగతో పాటుగా గత వారం వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో.. చాలా మంది సొంతూళ్లకు పయనం అయ్యారు. పండగ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కూడా నడిపింది. దీంతో పాటుగా ఈ ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం పెంచింది. దీంతో 5 రోజుల వ్యవధిలోనే ఆర్టీసీ.. రూ.140 కోట్ల ఆదాయం పొందింది.రాఖీ పౌర్ణమి, అలానే వరుస సెలవులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులు నడపింది. దీని వల్ల భారీ ఆదాయం సాధ్యమైంది. ప్రస్తుతం తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉండటంతో బస్సుల్లో రద్దీ పెరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పండుగల వేళ ఆర్టీసీ అదనపు బస్సులు వేసింది. సిబ్బంది సెలవులు రద్దు చేసి అందరూ పనిచేసేలా చూసింది. దీంతో భారీ ఆదాయం ఆర్జించింది. వాస్తవానికి ఆర్టీసీ ఒక్క రోజు ఆదాయం 9-11 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. పండుగల వేళ 15 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. కానీ ఈసారి రాఖీ సందర్భంగా ఇది రోజుకు 27 కోట్ల రూపాయలకు పైగా ఆర్జించింది.రాఖీ పౌర్ణమి సందర్భంగా టీఎస్ఆర్టీసీ గురువారం నుండి సోమవారం వరకు ఐదు రోజుల్లోనే రూ.140 కోట్లు ఆర్జించింది. ఈ ఐదు రోజుల్లో ఆర్టీసీ సిబ్బంది సెలవులు కూడా తీసుకోకుండా అవిశ్రాంతంగా పనిచేసి 3.07 కోట్ల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చారు. అన్ని బస్సులు కలిపి ఏకంగా 2.10 కోట్ల కిలోమీటర్లు తిరిగాయి. ఒక్కో బస్సులో యావరేజ్‌గా 110 శాతం ఆక్యుపెన్సీ రేషియో నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇక గత సంవత్సరం రాఖీ పౌర్ణమితో పోలిస్తే ఈ ఏడాది రాఖీకి దాదాపు రూ.40 కోట్లు ఎక్కువ ఆదాయం వచ్చిందని ఆర్టీసీ తెలిపింది.రాఖీ సందర్భంగా ఈ 5 రోజుల్లో కండక్టర్లు జారీ చేసిన 3.07 కోట్ల టికెట్లలో.. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే జీరో టికెట్లే 2.09 కోట్లు ఉన్నాయి. వీటి విలువ రూ.76 కోట్లు. ఈ డబ్బును ప్రభుత్వం ఆర్టీసీకి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. రాఖీ పౌర్ణమి నాడు అనగా శనివారం నాడు ఆర్టీసీ బస్సుల్లో సుమారు 66.40 లక్షల మంది ప్రయాణించారు. దీని వల్ల సంస్థకు రూ.33.40 కోట్ల ఆదాయం వచ్చింది.సోమవారం నాడు చాలా మంది ఊర్ల నుంచి తిరుగు పయనం అయ్యారు. దీంతో ఆ ఒక్క రోజే 68.45 లక్షల మంది ప్రయాణించగా రూ.32.61 కోట్ల ఆదాయం వచ్చింది. అదే గత ఏడాది చూసుకుంటే రాఖీ పౌర్ణమి రోజున 62.86 లక్షల మంది ప్రయాణించగా.. ఆర్టీసీకి టికెట్ల మీద రూ.31.86 కోట్ల ఆదాయం వచ్చింది




## ఉపరాష్ట్రపతి ఎన్నికపై కసరత్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 14,దేశ ఉపరాష్ట్రపతి ఎన్నికకు సెప్టెంబర్ 9న ఓటింగ్ జరగనుండగా.. ఇందుకోసం అధికార పక్షం, విపక్షాలు తమ తమ అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. కాగా, త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి కాంగ్రెసేతర అభ్యర్థిని ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యమని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ వ్యతిరేక ఓట్లను తమవైపు మల్లించుకోవచ్చనేది ప్లాన్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇంట్లో విందు ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, ఫరూఖ్ అబ్దుల్లా, ప్రతిపక్ష నేతల సమావేశం కూడా జరిగింది. టీఎంసీ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సహా 14 మంది సీనియర్ ప్రతిపక్ష నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికపై చర్చ జరిగినట్లు సమాచారం.విపక్షాల అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు మార్గరెట్ అల్వా నామినేషన్‌ను ప్రస్తావించగా.. గురువారం నాటి సమావేశానికి హాజరైన ఓ సీనియర్ ప్రతిపక్ష నేత మాట్లాడుతూ.. గత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జరిగిన పొరపాటును పునరావృతం చేయలేం అన్నారు. పార్లమెంటులో రెండవ అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్.. కాంగ్రెస్ అభ్యర్థి అల్వాకు మద్దతు ఇవ్వడానికి నిరాకరించిందని వ్యాఖ్యానించారు. ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం అభ్యర్థిని నిలబెట్టేందుకు టీఎంసీ విముఖత వ్యక్తం చేసిందని మరో నేత పేర్కొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాత్రం మీడియాతో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం ఇండియా కూటమి సమిష్టి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాహుల్ గాంధీ నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో ఇండియా కూటమి ఐక్యంగా ఎన్నికల్లో పోరాడాలని నేతలంతా అంగీకరించినట్లు సమాచారం. అయితే.. ఈ సమయంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఓడించడానికి ఎన్డీయే వద్ద తగినంతమంది ఎంపీలు ఉన్నారని వాదించారు. అయితే ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో సంఖ్యా బలంతో కాకుండా సైద్ధాంతిక ప్రాతిపదికన పోరాడవలసి ఉంటుంది.

## పాకిస్తాన్ అధ్యక్షుడిగా మునీర్..?

### ముష్రాఫ్ బాటేనా

లాహోర్ ఆగస్టు 14 పాకిస్తాన్లో పేరుకు ప్రధానమంత్రి ఉంటాడు. చెప్పుకోడానికి అధ్యక్షుడు ఉంటాడు. కానీ సంపూర్ణ అధికారం మాత్రం ఆర్మీ చీఫ్ చేతిలోనే ఉంటుంది. గతంలో జరిగిన ఘటనలు దీనిని నిరూపించాయి. తాజాగా శ్వేత దేశంలో లో దాయాది దేశం సైన్యాధిపతి అసిమ్ మునీర్ పర్యటిస్తున్నారు.. ఇటీవల జూన్ నెలలో దాయాది దేశానికి చెందిన సైన్యాధిపతి పర్యటించారు. సరిగ్గా రెండు నెలలు కాకముందే మరోసారి ఆయన అమెరికాలో పర్యటించడం ఆసక్తికరంగా మారింది. అంతేకాదు శ్వేత దేశం వేదికగా మన దేశానికి వ్యతిరేకంగా మునీర్ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.మునీర్ శ్వేత దేశంలో ఉండగానే.. అమెరికా దేశాధ్యక్షుడు ఆదేశాల మేరకు శ్వేత దేశం సరికొత్త నిర్ణయం తీసుకుంది. బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ , దానికి సహజర సంస్థ మజీద్ బ్రిగేడ్ ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా అమెరికా ప్రకటించింది. 2019లో బలుచిస్తాన్ సెలబ్రేషన్ ఆర్మీని స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ గ్రూపుగా ప్రకటించింది అమెరికా. కొన్ని దాడుల తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని అమెరికా వెల్లడించింది. 2019 నుంచి ఆ సంస్థ ద్వారా జరిగిన దాడులకు బీ ఎల్ ఏ బాధ్యత వహించిందని అమెరికా వెల్లడించింది.. అయితే అమెరికా తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ కోసమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్ సైన్యాధిపతి అమెరికాలో ఉండగానే ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.కొంత కాలంగా భారతదేశానికి ట్రంప్ దూరంగా జరుగుతున్నారు. మన దేశం మీద అడ్డగోలుగా సుంకాలు విధిస్తున్నారు. అనేక విధాలుగా మనం సహకరిస్తున్నప్పటికీ ట్రంప్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పైగా తన మూర్ఖపు విధానాలతో భారతదేశాన్ని మరింత దూరం చేసుకుంటున్నారు. అంతేకాదు పాకిస్తాన్ కు అత్యంత దగ్గరవుతున్నారు. విదేశీ మీడియా సంస్థల కథనాల ప్రకారం పాకిస్తాన్ దేశ అధ్యక్షుడిగా అసీమ్ మునీర్ ను చూడాలని ట్రంప్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. గడచిన రెండు నెలల్లో మునీర్ రెండుసార్లు అమెరికా వెళ్లారు. పాకిస్తాన్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి అధ్యక్ష పదవిని దక్కించుకోవడానికి ట్రంప్ తో కలిసి మునీర్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు అమెరికా గడ్డమీద భారత మీద మునీర్ నిత్యం విషం కక్కుతూనే ఉన్నారు. భారత్ సింధు నది మీద జలాశయం నిర్మిస్తే మిస్సైల్స్ తో పడగొడతామని.. తమరు రెచ్చగొడితే భారతదేశంలో అల్లకల్లోలం సృష్టిస్తామని మునీర్ ఇప్పటికే హెచ్చరించిన విషయం తెలిసిందే.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ వాగు

### లో లెవెల్ బ్రిడ్జి పై నుండి వెళ్తున్న వరద నీరు..

యాదాద్రి భువనగిరి,హైదరాబాద్లో కురిసిన భారీ వర్షానికి మూసీ పరువళ్లు తొక్కుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్, పోచంపల్లి,వలిగొండ మండలాల్లోని గ్రామాల మధ్య మూసీ వాగు ఉంది. చుట్టుపక్కల ఉన్న రైతులతోపాటు సమీప గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు జిల్లా అధికారులు. ఇప్పటికే రాచకొండ సిపి తో పాటుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముంపు గ్రామాలను పరిశీలించారు..వ్యవసాయ పనులపై వెళ్లే రైతులు ఎవరు మూసీ వాగును దాటవద్దని హెచ్చరించారు. సమీప గ్రామాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు సంప్రదించాలని తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఏర్పాటు చేశారు..

# బీసీ సభ...మళ్లీ వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 14, . ఏ ముహూర్తాన బీసీ రిజర్వేషన్ డిమాండ్‌తో సభ ను కరీంనగర్ లో నిర్వహిస్తామని చెప్పారో.. అప్పటి నుంచి ఏదీ కలిసి రావడం లేదంట. చివరకు ప్రకృతి సైతం సహకరించడం లేదు. ఆ క్రమంలో బీసీ సభ రెండుసార్లు వాయిదాపడింది. తిరిగి ఎప్పుడు నిర్వహిస్తారనేది మాత్రం స్పష్టత లేదు. సభ వాయిదాతో పార్టీ నాయకులు, కేడర్ లోనూ నైరాశ్యం నెలకొంది. పదేపదే సభను వాయిదా వేస్తుండటం వెనుక గులాబీ నేతల లెక్కలేంటి? బీసీల రిజర్వేషన్ పై పోరాటానికి సిద్ధమైన బీఆర్ఎస్. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు గులాబీ పార్టీ సన్నద్ధమైంది. అందులో భాగంగానే కరీంనగర్ వేదికగా బీసీ కదనభేరి పేరుతో బీసీభారీ బహిరంగసభ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నెల 8న నిర్వహిస్తామని తొలుత ప్రకటించిన పార్టీ.. మళ్లీ వర్షం, వరుస సెలవుల నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. మళ్లీ గురువారం సభ నిర్వహిస్తామని పార్టీ బీసీ నేతలు సమావేశమై మరీ తేదీని ప్రకటించారు. అంతేకాదు కరీంనగర్ కు వెళ్లి అక్కడ సైతం మీడియా సమావేశం నిర్వహించి మరీ సభపై ప్రకటన చేశారు. సభకు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భారీగా బీసీ సభకు జనం తరలించి విజయవంతం చేస్తామని నేతలు వెల్లడించారు. బీఆర్ఎస్ కంటే ముందు నుంచే ఆ పార్టీలో రెబల్ అవతారమెత్తిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా గళమెత్తుతున్నారు. దానిపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను కూడా సమర్థించారు. అయితే అప్పట్లో ఆర్డినెన్స్‌పై వ్యతిరేక స్వరం వినిపించిన బీఆర్ఎస్ నేతలు తర్వాత రూటు మార్చుకున్నారు. కవితను ఫాలో అవుతూ స్థానిక సంస్థల ఎన్నికల లెక్కలతో బీఆర్ఎస్ కూడా బీసీ నినాదం ఎత్తుకోక తప్పలేదు. బీఆర్ఎస్ సభకు కాలం కలిసి రావడం లేదా? అందుకే కరీంనగర్‌లో భారీ ఎత్తున బీసీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ భావించింది. కానీ సభకు మాత్రం కాలం కలిసి రావడం లేదు.. ప్రకృతి సైతం సహకరించడం లేదు. మళ్లీ ఈ నెల 14 నుంతిచి 17 వరకు రాష్ట్రంలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సభను వాయిదా వేస్తున్నట్లు సభ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. దీంతో పార్టీ నాయకుల్లో, కేడర్ లో నైరాశ్యం నెలకొంది. కరీంనగర్ లో సభ పెట్టడం బీఆర్ఎస్ కు సెంటిమెంట్ గా భావించి అక్కడి నుంచి స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచారాన్ని శ్రీకారం చుట్టాలని, అన్ని జిల్లాల్లోనూ బీసీ సభలు పెట్టి వారి ఓటు బ్యాంకును పార్టీ వైపు మళ్లించేందుకు ప్రణాళికలు రూపొందించింది. అయితే ఆ సభ రెండోసారి కూడా వాయిదా పడినట్టు ప్రకటించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటన. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, అయితే.. వాతావారణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈనెల 14, 15, 16, 17 తేదీల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ జారీ చేసిన ముందస్తు చేసిన హెచ్చరికల మేరకు.. బీసీ కదన భేరి వాయిదా వేస్తున్నామని, సభ ఎప్పుడు నిర్వహించే విషయాన్ని త్వరలోనే ప్రకటిస్తామని, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. సభ వరుస వాయిదాలతో అంతర్మధనంలో బీఆర్ఎస్ శ్రేణులు. వాస్తవానికి కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని ప్రభుత్వ తీరును ఎండగట్టాలని బీఆర్ఎస్ భావించింది. బీసీలను 42శాతం రిజర్వేషన్ల పేరుతో వంచన చేస్తుందనే అంశాన్ని ప్రజలకు వివరించేందుకు సిద్ధమైంది. అందులో భాగంగానే సభ నిర్వహణకు సిద్ధమైంది. అయితే సభ ప్రకటన చేసిన దగ్గర నుంచి గులాబీకి కలిసి రావడం లేదు. సభతో అటు నేతల్లోనూ, ఇటు కేడర్ ల్లోనూ జోష్ నింపాలని భావించింది. స్థానిక సంస్థల్లోనూ ఎలాగైనా సత్తాచాటాలని అనుకుంది. కానీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రెండుసార్లు సభ వాయిదాపడింది. దీంతో బీసీ నేతలు సైతం అంతర్మధనంలో పడినట్లు అయింది. ఆర్థిత భారం పెరుగుతుందని నేతలు సంశయిస్తున్నారా? రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. దీనికి తోడు వరుణుడు కూడా సహరిస్తుండటంతో గ్రామాల్లోని ప్రజలంతా పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో బీఆర్ఎస్ చేపట్టిన సభకు సైతం జనసమీకరణ కష్టమే కానుంది. మరోవైపు వర్షాల కారణంతో జన సమీకరణ చేయడం కష్టంతో కూడుకున్నపని. అంతేకాదు ఆర్థిక భారం సైతం పెరిగే అవకాశంఉందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. సభ వాయిదా వేసుకోవడానికి అది కూడా ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అధిష్టానానికి సైతం మింగుడు పడని ప్రస్తుత పరిస్థితులు. బీసీ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని భావించిన పార్టీ అధిష్టానానికి సైతం ప్రస్తుత పరిస్థితులు మింగుడుపడటం లేదంట. మరోవైపు పార్టీ అధికారంలో లేకపోవడంతో సభ నిర్వహణపై కొంతమంది నేతలు సైతం అంతగా ఆసక్తి చూపడం లేదనే ప్రచారం జరుగుతుంది. అధికారంలో ఉన్నప్పుడు ద్వితీయశ్రేణి నాయకులను పట్టించుకోకపోవడం, పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు సైతం ఇవ్వకపోవడంతో వారు నరాజ్‌గా ఉన్నారు. అందుకే ఇప్పుడు సభకు జన సమీకరణ చేయాలని పార్టీ సీనియర్ నేతలు ఆదేశించినా ఆశించిన స్పందన రావడం లేదంట. విజయవంతం కాకపోతే పరువు పోతుందని వాయిదా వేశారా? వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎవరి టికెట్లు ఇస్తారో తెలియదు.. పార్టీ అధిష్టానాన్ని, లోకల్ గా ఉన్న ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులను నమ్మే పరిస్థితి లేకపోవడంతో ఎవరు ముందుకు రావడం లేదనే ప్రచారం జరుగుతుంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో సభ విజయవంతం కాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పార్టీపై ప్రభావం పడుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భంగపాటు తప్పదనే భయంతోనే సభ వాయిదా వేశారన్న ప్రచారం ఊపందుకుంది. మొత్తానికి బీఆర్ఎస్ తలపెట్టిన బీసీ సభ వాయిదాల పర్వంపై పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద చర్చే జరుగుతోందిప్పుడు

## కుంగుతున్న రోడ్లు... కూలుతున్న డ్రైన్లు

హైదరాబాద్, ఆగస్టు 14, గత వారం రోజులుగా నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వ ర్షాలకు ప్రజలు అల్లాడుతున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఏ డివిజన్ చూసిన అడుగడుగునా ప్రమాదం పొంచి ఉ ంది..... అసంపూర్తిగా మిగిలిన ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ముంపు సమస్య తీరకపోగా... మరింత ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాల వరద నీరు పారుతుండడంతో ఎక్కడ మ్యా న్ హోల్స్ తెరిచి ఉన్నా యో?...ఎక్కడ డ్రైనే జీ పొంగిందో? ఎక్కడ రోడ్డు కుంగుతుందో? తెలియని అయోమయ, ఆ భద్రత పరిస్థితి. ఎక్కడ కరెంట్ తీగలు తెగిపడుతాయో... ఎక్క డ కరెంట్ స్తంభాలు కూలి పడుతాయో అని ప్రజలు బిక్కుబిక్కున గడుపుతున్నారు. వాన వస్తే తమ ఇంటి నుంచి ఆచితూచి అడుగు లు వేస్తున్నారు. నియోజకవర్గంలో గత వా రం రోజులుగా ఇదే సమస్య వెంటాడుతుంది. సమస్యలను చక్కదిల్లాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు ఉత్సవ విగ్రహాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంటూ ప్రజల నుంచి పలు విమర్శలు వస్తున్నాయి.ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఆయా డివిజన్లలో వరద ముంపు పనులు, డ్రైనేజీ పనులు పూర్తి కాలేదు. కొన్ని కాలనీల్లో ప్రారంభించి, మధ్యలో వదిలేయగా... కొన్నిచోట్ల చిన్నచిన్న పనులు పూర్తికాలేదు. భారీ వర్షాలు కురుస్తుండడంతో చాలా ప్రాంతా లు చెరువులను తలపిస్తున్నాయి. నీటిని తొ లగించేందుకు చాలాచోట్ల మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్నాయి.ఇటీవల టీకేఆర్ కమాన్ రో డ్డు పరిధిలో ఓ ఫుడ్ డెలివరీ బాయ్ నాలా లో పడి అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. వరదలో రోడ్డు కనిపించకపో వడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. హయత్ నగర్ జాతీయ రహదారి పై సర్వీస్ రోడ్డు పూర్తిగా కుంగిపోయింది. శివారు ప్రాంతాలు, లోతట్టు కాలనీల్లో ముంపు నివారణకు ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నారు. అయితే, పనులన్నీ వానాకాలం రాక ముందే పూర్తి చేయాలి, కానీ అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వివిధ కాలనీల్లో పనులన్నీ అసంపూర్తిగా మిగిలిన ఉంటున్నాయి. ముంపు నివారణ పనులకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నా...అధికారుల అలసత్వంతో సకా లంలో పనులు పూర్తి కావడం లేదు. వేసవికాలంలోనే డ్రైనేజీ పైప్ లైన్లు, నాలాల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలి. డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మతులు, ఓపెన్ నాలాల్లో పూడికతీత, కొత్తగా నాలాల నిర్మాణం చేపట్టి ముంపు సమస్యలను పరిష్కరించాలి. కానీ, జీహెచ్ఎంసీ అధికారులు కార్యాలయాల్లో కూర్చుని ఉంటే పనులు ఎలా పూర్తవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అజమాయిషీ లేకపోవడం... నిధులు సరిపోవడం లేదని... బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు చేపట్టిన పనులను పూర్తి చేయడం లేదు. బీఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం వనస్థలిపురం, మన్సూరాబా ద్, హయత్ నగర్, నాగోల్ డివిజన్లలో అనే క కాలనీల్లో చేపట్టిన డ్రైనేజీ, ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాల నిర్మాణాలు సగంలో నిలిచాయి.ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో నాణ్యతా ప్రమాణాల లోపంతో నిర్మించిన డ్రైనేజీలు, రోడ్లు భారీ వర్షాలకు కుంగి, కూలిపోతున్నాయి. కోట్లాది రూపాయలతో చేపట్టిన పనులు నాణ్యత లేకపోవడంతో స్వల్పకాలంలోనే కూలిపోతున్నాయి. చైతన్యపురి, కొత్తపేట, గడ్డి అన్నారం, లింగోజిగూడ డివిజన్లలోని అనేక కాలనీల్లో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పూర్తిగా ధ్వంసమయ్యాయి.మరమ్మతులు లేకపోవడంతో ప్రమాదకరం గా మారుతున్నాయి. వానాకాలంలో వాహనదారులు, ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆయా డివిజన్లలో చేపట్టిన బీటీ రోడ్లు కుంగిపోతున్నాయి. దీంతో అధికారులు, కాంట్రాక్టర్లు పనితీరుకు నిదర్శనం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వికారాబాద్ జిల్లా లో భారీ వర్షం

### పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

వికారాబాద్,వికారాబాద్ జిల్లాలో భారీ వర్షం కురుస్తోంది. దాంతో పలు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దారూర్ మండల పరిధిలోని నాగసంబంధర్, మోమిన్ కుర్దు, గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. కోట్ పల్లి ప్రాజెక్టు అలుగుపారుతోంది. ధారూర్ మండలం "గురుదోట్ల"గ్రామ చెరువుకు గండి పడడంతో గ్రామస్తులు భయాందోళనలలో వున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న దారూర్ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## కనిపించకుండా దోచేస్తున్న ఆర్టీసీ

నల్గొండ, ఆగస్టు 14, పండుగొస్తే ప్రయాణికులకు అవస్థలు కల్పించడం.. స్పెషల్ బస్సుల పేరిట భారీగా క్యాష్ చేసుకోవడం టీజీఎస్ఆర్టీసీకి పరిపాటిగా మారింది. మహాలక్ష్మి పథకం తెచ్చినప్పటి నుంచి ప్రయాణికులపై భారీగా భారం మోపుతున్నదిరాఖీ పర్వదినాన ఆడబిడ్డలకు సరిపోను ఉచిత బస్సు సర్వీసులను కల్పించని అదే ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో వెళ్లేలా పాచిక పన్నింది. ఆ ప్రత్యేక బస్సుల్లో ఉన్న చార్జీల కంటే సుమారు 30 శాతం వరకు అదనపు భారం మోపింది. దీంతో రాఖీ పండగకని ఇంటికి వెళ్లాలనుకుంటే అదును చూసి ఆర్టీసీ సంస్థ నిలువుదోపిడీ చేస్తున్నదని లక్షలాది మంది ఆడబిడ్డలు ఆవేదన వ్యక్తంచేశారు. బస్టాండ్లలో ఉన్న రద్దీకి భయపడి పిల్లా పాపలతో వెళ్లిన ఎందరో ఆడబిడ్డలు ఖ్చనా కూడా ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. బస్సెక్కాక అదనపు చార్జీలతో కండక్టర్లు కొట్టే టిక్కెట్లు చూసి అవాక్కవడం వారి వంతయింది. సాధారణ రోజుల్లో టికెట్ రూ.100 ఉంటే.. స్పెషల్ బస్సుల పేరుతో రూ.150 వరకు వసూలు చేశారు. రూ.200 టికెట్ ధర ఉంటే రూ.300 తీసుకున్నారు. నల్లగొండ నుంచి మిర్యాలగూడకు సాధారణ చార్జీ రూ.60 ఉండగా రాఖీ పండుగ సందర్భంగా రూ.120కి పెంచారు.డీలక్స్ లో రూ. 100 ఉన్న చార్జీని రూ. 240 స్పెషల్ పేరుతో వసూలు చేశారు. ఎల్బీ నగర్ నుంచి సూర్యాపేటకు రూ.200 ఉన్న చార్జీ రూ.310కి పెంచారు.కొన్నిచోట్ల రెట్టింపు టికెట్లతో క్యాష్ చేసుకున్నారు. పెరిగిన ధరలను చూపుతూ ప్రయాణికులను ఆర్టీసీ నిలువుదోపిడీ చేస్తున్నదని సోషల్ మీడియా వేదికగా వందలాది ఈ రాఖీకి ఆర్టీసీ కోట్లల్లోనే ఆర్జిస్తుందని, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పథకం నష్టాలను పూడ్చుకునేందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నదని విశ్లేషకులు విమర్శిస్తున్నారు.రాఖీ పండుగ సందర్భంగా నల్లగొండ రీజియన్లలోని 7 బస్ డిపోలు మహిళా ప్రయాణికులతో కిటకిటలాడాయి. శుక్రవారం నుండి సోమవారం వరకు అన్ని బస్టాండ్లలో విపరీతమైన రద్దీ కనిపించింది. డిపోలకు ఏ బస్సు వచ్చినా చార్జీలతో సంబంధం లేకుండా సీట్ల కోసం ప్రయాణికులు ఎగబడ్డారు.గంటల తరబడి బస్సుల కోసం వేచిచూసిన వారు.. వచ్చిన ఒక్క బస్సును అందుకోవాలని పిల్లలను వెంటేసుకొని సీట్ల కోసం పరుగెత్తారు. ఇక ఉచిత బస్సులు కంటికి కనిపించడకపోవడంతో స్పెషల్ బస్సుల్లోనే ప్రయాణాలు సాగించారు. ఆయా డిపోల నుంచి రెగ్యులర్గా తిరిగే బస్సులను ఆపి.. వాటిల్లో కొన్నింటికి స్పెషల్ బోర్డులు తగిలించి తిప్పారని ప్రయాణికులు మండిపడ్డారు.నలగొండ ఆర్టిసి రీజియన్ పరిధిలోని ఏడు బస్సు డిపోల రాఖీ పండగ సందర్భంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా 150 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశాం. ఇందులో భాగంగా 8,9,10,11 తేదీల్లో స్పెషల్ బస్సుల్లో ప్రస్తుతం ఉన్న టికెట్ పై అదనంగా30 శాతం వసూలు చేశాం. స్పెషల్ బస్సుల్లో 4 రోజుల్లో 14 లక్షల మంది ప్రయాణికులు సద్వినియోగం చేసుకున్నారు. ఇందులో తొమ్మిది లక్షల మంది మహిళలు, 5 లక్షల మంది పురుషులు ఉన్నారు. ఈ స్పెషల్ బస్సుల ద్వారా రూ.9 కోట్ల ఆదాయం వచ్చింది.

## అడుగంటిన భూగర్భ నీరు

### వానాకాలంలో నీటి ఇక్కట్లు

అదిలాబాద్, ఆగస్టు 14, )వేసవికాలంలోనే కాదు వర్షాకాలంలో సైతం మంచినీటి కోసం ప్రజలు తిప్పలు పడుతున్నారు. కనీస మౌలిక సదుపాయా లు లేక ఆదిలాబాద్ జిల్లాలోని పలు గ్రామా ల ప్రజలు నేటికీ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే కోవకు చెందింది బజారత్నూర్ మండలంలోని దిగ్నూర్ గ్రామం.వర్షాకాలంలో సైతం గ్రామస్తులు ఇంటింటికి తిరిగి నీళ్లు ఆడుకునే పరిస్థితి నెలకొం దంటే వారి పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్రామంలో మంచినీళ్లు లేవు, మురికి కాలువలు లేవు, చెత్త చెదారం పేరుకుపోయి అపరిశుభ్రత తాండవిస్తోంది. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక.. నీటి కోసం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బంది అంతాఇంతా కాదు.వర్షాకా లంలోనే నీటి కోసం ఇంత ఇబ్బంది పడుతుంటే ఇక వేసవికాలంలో గ్రామస్తులు అవస్థలు చెప్పనక్కర్లేదు. గ్రామంలో ఉన్న ఏకైక బోరు సైతం చెడిపోయి సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకునే నాధుడే లేడు. దిగ్నూర్ గ్రామంలో సరైన రహదారులు మురికి కాలువలు లేక చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం పెద్దజల్లుతోంది. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు లేక వర్షాకాలంలో పారిశుద్ధ్యం పనులు జరగక ప్రజలు సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. తమ పంచాయితీకి నిధులు లేవు, కొట్టిన బిల్లులు కూడా ఇప్పటి వరకు క్రెడిట్ కాలేదు. మేము మా జేబులో నుండి డబ్బులు పెట్టాము. బోరు, మోటారు, విధి దీపాల కోసం ఇచ్చోడ వెళ్లి షాప్ లల్లో అడిగితే మీ జి.పి బిల్లులు రావు మేము ఉద్దెర ఇవ్వము అని అంటున్నారు. కావున జిపి ఫండ్స్ వస్తేనే గ్రామంలో పనులు చేపట్టగలమని గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనిక అంటున్నారు.



## ఇక శ్రీశైలానికి తగ్గనున్న దూరం

మహబూబ్ నగర్, ఆగస్టు 14 హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో నాలుగు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. దాదాపు రూ. 7,668 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. నల్లమల అటవీ ప్రాంతం, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఏరియా మీదుగా ఈ కారిడార్ నిర్మించనుండటం వల్ల పర్యావరణపరంగా కొన్ని సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే, అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని స్వల్ప మార్పులతో ఈ ప్రాజెక్టుకు త్వరలోనే కేంద్రం తుది ఆమోదం తెలిపే అవకాశముంది.ప్రతిపాదిత రహదారి పొడవు 54.915 కిలోమీటర్లు. ఇందులో ఎలివేటెడ్ రహదారి పొడవు 45.19 కిలోమీటర్లు కాగా, మిగిలిన 9.725 కిలోమీటర్ల మేర సాధారణ రోడ్డు ఉంటుంది. ఈ రహదారిని దాదాపు 30 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. వన్యప్రాణులు సంచరించే ప్రాంతాల్లో 300 మీటర్ల మేర వయాడక్ట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్–శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం 45 నిమిషాల వరకు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట మండలం బ్రాహ్మణపల్లి నుంచి ప్రారంభమై అమ్రాబాద్ మండలం మన్ననూరు, కుంచోనిమూల, దోమలపెంట గ్రామాల మీదుగా శ్రీశైలం పాతాళగంగ వరకు ఈ రహదారి విస్తరిస్తుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా దోమలపెంట–శ్రీశైలం మధ్య కృష్ణా నదిపై ఒక ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జిని కూడా నిర్మించనున్నారు. ప్రస్తుతం ఇరుకైన, ప్రమాదకరమైన ఘాట్ రోడ్లు, మలుపుల వల్ల వాహనాలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఈ కొత్త కారిడార్ వల్ల ప్రయాణం సురక్షితంగా, వేగంగా ఉంటుంది. అంతేకాకుండా, నల్లమల అడవిలో వన్యప్రాణులు రహదారి ప్రమాదాల బారిన పడకుండా ఇది సహాయపడుతుంది.హైదరాబాద్–శ్రీశైలం మార్గం పర్యాటకానికి ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ మార్గంలో శ్రీశైలం డ్యామ్, పుణ్యక్షేత్రంతో పాటు ఫర్హాబాద్ వ్యూ పాయింట్, టైగర్ సఫారీ వంటి పలు పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. కొత్తగా నిర్మించనున్న ఐకానిక్ వంతెన పర్యాటకులకు అదనపు ఆకర్షణగా నిలవనుంది. తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్–విజయవాడ తర్వాత అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఇది ఒకటి. పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ విస్తరణను చేపట్టారు. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంతంరవాణా, పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని అధికారులు భావిస్తున్నారు.

## మారనున్న ౯ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

ఖమ్మం, ఆగస్టు 14,తెలంగాణ దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధికి.. భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులకు ప్రణాళికలు రచించింది. ఈ నేపథ్యంలో.. తొమ్మిది ముఖ్య క్షేత్రాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి.. రూ. 779.74 కోట్ల నిధులు కేటాయించింది. మంత్రి కొండా సురేఖ ఈ పథకాలను ప్రకటించారు. ఆలయాల అభివృద్ధికి నిధులివ్వడమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొదలుపెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది..అఉఈ, ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించనున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు.. మ తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు.ఈ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తొమ్మిది ముఖ్య దేవాలయాలు ఇలా ఉన్నాయి. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం,భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం,కొడంగల్ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానం, ఆలంపూర్లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం,కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం, చెర్వుగట్టు పార్వతిజడల రామలింగేశ్వరస్వామి ఆలయం.ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు కేటాయించారు. ఇది ఆలయాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే కాకుండా, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుంది.దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు, దేవాదాయ భూముల పరిరక్షణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. హైదరాబాద్‌లోని బొగ్గులకుంట ఎండోమెంట్ ఆఫీసులో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ, కడ్తాల్ గ్రామంలో ఎండోమెంట్ ల్యాండ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ ప్రక్రియను ఏడాదిలోగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.ఈ చర్యల ద్వారా దేవాదాయ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే.. దేవాదాయ శాఖలో ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడానికి ఈ–ఆఫీసు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ నూతన విధానం వల్ల పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు పారదర్శకంగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.

## భద్రాద్రికి ఐఎస్ఓ గుర్తింపు

ఖమ్మం, ఆగస్టు 14, భద్రాచలం భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం దక్షిణాది అయోధ్యగా ప్రసిద్ధి గాంచింది. ప్రతి ఏటా ఇక్కడ శ్రీరామనవమి వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ప్రభుత్వం తరఫున భద్రాద్రి రామయ్యకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. నిత్యం వందలాది మంది భక్తులు రాములవారి దర్శనానికి తరలి వస్తారు. ఇదిలా ఉండగా తాజాగా భద్రాద్రి ఆలయం అరుదైన ఘనత సాధించింది. దక్షిణాది అయోధ్యగా వాసికెక్కిన భద్రాద్రి ఆలయానికి ఐఎస్ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ స్టాండర్డైజేషన్) గుర్తింపు లభించింది. ఆ వివరాలు.. భద్రాచలంలో కొలువైన శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం మరో అరుదైన ఘనత సాధించింది. భద్రాద్రి ఆలయానికి ఐఎస్‌వో గుర్తింపు లభించడం విశేషం. దీనికి సంబంధించి ఐఎస్‌వో 9001:2015, 22000:2018 సర్టిఫికెట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. దేవస్థానం ఈవో ఎల్ రమాదేవికి మంగవారం అందజే శారు. హైదరాబాద్‌లో ఆమెకి ఈ సర్టిఫికెట్లు అందజేశారు మంత్రి కొండా సురేఖ. ఈ రెండు ఐఎస్ఓ సర్టిఫికెట్లు.. ఆహార భద్రత, ప్రసాదాల తయారీ, నిర్వాహణ స్థాయిల్లో మెరుగైన ప్రమాణాలు పాటించినందుకు గాను అందించినట్లు తెలిపారు.

# పవన్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నారా?



విజయవాడ, ఆగస్టు 14, జనసేన పార్టీ అధినేత ఇక వేగం పెంచుతున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటి వరకూ ఒక లెక్క. ఈ నాలుగేళ్లు మరొక లెక్క. జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు వస్తాయి. మరోసారి అధికారంలోకి రావాలన్న కసితో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖకే పరిమితమవుతూ దానిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. పెద్దగా పార్టీని కూడా పట్టించుకోలేదు. అదే సమయంలో కాపు సామాజికవర్గానికి కూడా తాను ఎటువంటి ప్రయోజనం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయలేదు. కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కల్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు. తొలిసారి మంత్రిగా బాధ్యతలను చేపట్టడం అందులో ఫెయిల్ కాకూడదన్న భావనతోనే పవన్ జనానికి, క్యాడర్ కు దూరంగా ఉన్నారంటున్నారు. ఇక హనీమూన్ పీరియడ్ ముగియడంతో పాటు పవన్ పనితీరుపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జనసేన నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తాము అప్పుల పాలయ్యామని, తమకు కనీసం పదవులు కూడా దక్కడం లేదని, కనీసం తమకు కూటమి పార్టీల్లో గౌరవం కూడా సరిగా దక్కడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. అందుకే పవన్ కల్యాణ్ పై గతంలో విమర్శలు చేస్తే వెంటనే సోషల్ మీడియా ద్వారానో, మీడియా సమావేశాలు పెట్టి ఖండించే వారు. కానీ గత కొద్ది రోజులుగా మాత్రం మౌనంగా ఉంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే నాలుగేళ్లలో పార్టీ బలోపేతం మాట దేవుడెరుగు? అసలు కే ఎసరు వస్తుందని భావించి పవన్ కల్యాణ్ ఇక నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశమవ్వడానికి నిర్ణయించుకున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో కూటమి పార్టీలో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. తద్వారా అక్కడి నేతల్లో జోష్ నింపడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నేతలకు కూడా పరోక్ష హెచ్చరికలు జారీ చేయవచ్చని భావిస్తున్నారు. దీంతోపాటు మరో ప్రతిపాదనను కూడా చంద్రబాబు నాయుడు ముందు పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని తెలిసింది. వరసగా అనేక నియోజకవర్గాల నుంచివస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి కూటమి పార్టీల అగ్రనేతల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని కూడా చంద్రబాబును కోరనున్నట్లు తెలిసింది. కనీసం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా జనసేన నేతలను కొందరు టీడీపీ నేతలు అడ్డుకుంటుండటంతో అటువంటి విషయాలను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ఆ నియోజకవర్గాల నేతలను పిలిపించి మాట్లాడాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. మొత్తం మీద పవన్ కల్యాణ్ తన రూటు మార్చి వెళ్లేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారట.

# రంగంలోకి మంత్రుల కమిటీ

గుంటూరు, ఆగస్టు 14, ఏపీ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ, కొత్త జిల్లాల ఏర్పాటులో సమస్యలు ఉన్నాయంటూ.. వారి పరిష్కారం కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లా, మండలం, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఈ కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఈ మంత్రివర్గ ఉప సంఘం తొలిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించాలని నిర్ణయించారు.ఏపీలో జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గ ఉప సంఘం కూడా ఏర్పాటు చేశారు. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో ఏడుగురు మంత్రులతో మంత్రుల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంత్రుల కమిటీ ఈ విషయం మీద అధ్యయనం జరపనుంది. అనంతరం సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తారు. చంద్రబాబు ఆ నివేదికను పరిశీలించిన అనంతరం కేబినేట్ భేటీలో చర్చించి ఆపై నిర్ణయం తీసుకుంటారు. ఇంత ప్రక్రియ జరగాల్సి ఉంది. అయితే మంత్రుల కమిటీ సీఎం చంద్రబాబుకు ఎప్పుడు నివేదిక సమర్పిస్తారనే దానిపై క్లారిటీ వచ్చింది.గ్రామాలు, మండలాలు, జిల్లాల పేర్లు , సరిహద్దుల మార్పులపై ఏర్పాటైన మంత్రుల కమిటీ తొలిసారిగా బుధవారం సమావేశమైంది. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమస్యల పరిష్కారంపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. అనగాని సత్యప్రసాద్‌తో పాటుగా మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ అంశాలపై చర్చించిన మంత్రులు.. సెప్టెంబర్ 15 నాటికి నివేదికను సీఎం చంద్రబాబుకు అందించాలని నిర్ణయించారు. మరోవైపు డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే నెల 15వ తేదీ నాటికి ముఖ్యమంత్రి చేతికి నివేదిక అందించనున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.ఇందులో భాగంగా ఆగస్ట్ 29, 30 తేదీల్లో మంత్రుల బృందం ఉమ్మడి జిల్లాలలో పర్యటించనుంది. మంత్రుల కమిటీ రెండు గ్రూపులుగా జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి వచ్చిన సూచనలు, వినతులను వీటితో కలిపి.. సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సీఎంకు అందజేస్తారు. మరోవైపు గ్రామాలు,

## సూచనలు కోరుతున్న బృందం

మండలాలు, జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ప్రజలు తమ వినతులను జిల్లా కలెక్టర్లకు అందజేయవచ్చు. ఇందుకు సెప్టెంబర్ రెండో తేదీ ఆఖరు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. పేర్లు, సరిహద్దుల మార్పు అంశంతో పాటుగా కొత్త జిల్లాల ఏర్పాటు విషయాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు.మరోవైపు ప్రజలకు అందుబాటులో ఉండటం, పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వానికి ఆదాయం పెంచటం లక్ష్యంగా మంత్రుల కమిటీ సూచనలు ఉంటాయని అనగాని సత్యప్రసాద్ వివరించారు. మరోవైపు మంత్రుల కమిటీ సమావేశం సందర్భంగా 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై కేబినెట్ సబ్ కమిటీకి తమ వినతులను సమర్పించారు. గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వినతి పత్రం సమర్పించారు. అలాగే బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని కొందరు, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని మరికొంతమంది కోరారు. ఇక శ్రీకాకుళం జిల్లా మురపాక నుంచి వచ్చిన కొంతమంది గ్రామస్థులు.. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు.

# టీడీపీ వ్యూహంలోనే జగన్ ప్రయాణం



కడప, ఆగస్టు 14, పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల బరి నుంచి తొలుత వైసీపీ తప్పుకుంటుందన్నప్రచారం జరిగింది.అయితే జగన్ మాత్రం వ్యూహాత్మకంగా వ్యవహరించారంటున్నారు.ఇప్పుడు జరిగే ఉప ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యాలు తెలిస్తే కడప ప్రజలు ఒకింత పార్టీపై సానుభూతి వ్యక్తం చేస్తారన్న అంచనాలు వినపడుతున్నాయి.గతంలోనూ కుప్పం నియోజకవర్గంలో ఇలాంటి చర్యలకే పాల్పడినందున ఆ ఎఫెక్ట్ చిత్తూరు జిల్లా మొత్తం వ్యాపించింది. నాటు వైసీపీనేతలు చేసిన పనికి జిల్లా వ్యాప్తంగా టీడీపీకి పెద్దయెత్తున సానుభూతి కనిపించింది. ఒకరకంగా చెప్పాలంటే చిత్తూరు జిల్లామాత్రమే కాదు..చంద్రబాబు అరెస్ట్,కుప్పం నియోజకవర్గంలో వ్యవహరించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా 2024 ఎన్నికల్లో కనిపించింది.చిత్తూరు జిల్లాల్లో మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే లభించాయి.మిగిలిన వన్నీ కూటమి ఖాతాలో పడ్డాయి. అలాగే కడప జిల్లాలో పదినియోజకవర్గాలుంటే మూడు అసెంబ్లీ సీట్లకే ఫ్యాన్ పార్టీ పరిమితమయింది. మిగిలిన ఏడు స్థానాలను కూటమి గెలుచుకుంది.ఇకరాయలసీమలోని కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో పెద్దగా ఫ్యాన్ పార్టీకి సీట్లు లభించలేదు. ఇందుకు ప్రధానంగా అనేక కారణాలున్నప్పటికీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడిపత్రి మినహా మిగిలిన చో?ట్ల నాడు అధికారంలో ఉన్న వైసీపీ గెలుచుకుంది. నాడు స్థానిక సంస్థల ఫలితాలో సంతృప్తి పడింది కానీ, తర్వాత జరిగిన ఎన్నికల్లో టీడీపీకి లాభించింది. ఇప్పుడు అదేరకమైన వ్యూహాన్ని వైఎస్ జగన్ కూడా అవలంబిస్తున్నారని పార్టీ నేతలు అంటున్నారు. బరి నుంచి తప్పుకుంటే తాము ఓటమికి భయపడి పోటీ నుంచి తప్పుకునట్లవుతుందని, అదే పోటీ చేస్తే వారు పోలీసులతో అధికార దుర్వినియోగానికి దిగడంతో పాటు ఓటర్లను అడ్డుకోవడంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలను పోలింగ్ కేంద్రాల వద్ద మొహరించడంతో పాటు పోలింగ్ ఏజెంట్లను కూడా వైసీపీని అనుమతించకపోవడంతో భవిష్యత్ లో ఇది తమకు రాజకీయంగా లాభిస్తుందని అంచనా వేసి ఎన్నికల బరిలోకి జగన్ తన పార్టీ అభ్యర్థిని దించినట్లు తెలిసింది. మొత్తం మీద జగన్ వ్యూహం వచ్చే ఎన్నికల్లో ఏవిధమైన ఫలితాలు వస్తాయన్నది తెలియకున్నా, ఎంతో కొంత సానుభూతిమాత్రం వస్తుందని గట్టిగా నమ్ముతున్నారు.

# బుడమేరు వాసుల్లో భయం... భయం

విజయవాడ ఆగస్టు 14, ఏపీక భారీ వర్ష సూచన ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో.. సామాజిక మాధ్యమాల్లో ఒక ప్రచారం ప్రారంభం అయ్యింది. విజయవాడలోని బుడమేరుకు భారీ వరద ప్రవాహం వచ్చిందంటూ ప్రచారం నడుస్తోంది. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత ఏడాది విజయవాడలో వరదలు సంభవించిన సంగతి తెలిసిందే. బుడమేరుకు గండిపడి విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రాణ నష్టం తో పాటు ఆస్తి నష్టం జరిగింది. సీఎం చంద్రబాబు వారం రోజులపాటు వరద సహాయక చర్యల్లో ఉండిపోవాల్సి వచ్చింది. అందుకే ఇప్పుడు బుడమేరుకు మరోసారి వరద ప్రవాహం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అయితే అది పుకారు మాత్రమేనని.. బుడమేరుకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదని జిల్లా అధికారులు ప్రకటించారు.గత ఏడాది సెప్టెంబర్ లో విజయవాడలోవరద ముంచెత్తిన విషయం ఇంకా కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది. బుడమేరు వాగుకు గండ్లు పడి వరద పోటెత్తగా.. దానికి కృష్ణ వరద కూడా తోడు కావడంతో విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. వారం రోజుల తర్వాత అక్కడ పరిస్థితి యథాస్థితికి వచ్చింది. అయితే నాడు ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. రోజుల తరబడి ఇళ్లకు పరిమితం అయ్యారు. ఆహారానికి కూడా అవస్థలు పడ్డారు. మంచినీరు కూడా దొరకకుండా పోయింది. రోజుల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే నాటి పరిస్థితిని గుర్తుచేసుకొని తాజాగా జరుగుతున్న ప్రచారంతో ఆందోళనకు గురయ్యారు విజయవాడ ప్రజలుఅయితే తాజాగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. అటు తెలంగాణలో సైతం భారీ వర్షాలు నమోదు అవుతున్నాయి. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో సైతం విపరీతమైన వర్షాలు పడుతున్నాయి. ఈ క్రమంలో బుడమేరులో నీటి ప్రవాహం పెరిగింది. కానీ గండ్లు పడే స్థాయికి మాత్రం లేదు. దీంతో సామాజిక మాధ్యమాల్లో బుడమేరుకు మళ్లీ వరద అంటూ ప్రచారం ప్రారంభం అయింది. విజయవాడ నగర ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉండే వారి బంధువులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. దీంతో కృష్ణాజిల్లా అధికారులు ప్రకటన జారీచేశారు. బుడమేరుకు మళ్లీ వరదనే పుకార్లను ఎవరు నమ్మవద్దు అంటూ విజ్ఞప్తి చేశారు. బుడమేరుకు ఎలాంటి ముంపు ప్రమాదం లేదని చెప్పుకొచ్చారు. ప్రజలు భయాందోళనలు చెందవద్దని కోరారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా బుడమేరు పరివాహక ప్రాంతాలపై నిఘా పెట్టింది. పర్యవేక్షణకు గాను అధికారులను నియమించింది.

# రవీంద్రనాథ్రెడ్డిపై టీటీడీ అధికారులు కేసు

తిరుమల, ఆగస్టు 14, కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలలో ప్రక్షాళన చేపట్టింది. వచ్చే భక్తులకు మాత్రమే కాదు, పవిత్రమైన తిరుమల కొండపై ఎవరైనా రాజకీయాలు ప్రసంగాలు చేస్తే కేసు నమోదు చేస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పదేపదే పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చారు. అయినా కొందరు వైసీపీ నేతల తీరు మారలేదు. రాజకీయాలను మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నారు.. చేశారు కూడా. తాజాగా ఆ లోవలోకి వచ్చారు జగన్ మేనమామ, వైసీపీ మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామిని దర్శించుకున్న తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో నిత్యం నేతలు రాజకీయాలపై మాట్లాడేవారు. అక్కడ మాట్లాడితే తాము చెప్పాల్సిన మెసేజ్ సూటిగా ప్రజల్లోకి వెళ్తుందని కొందరు నేతల ఆలోచన. దీన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రాష్ట్రంలో వర్షాలు పడలేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ సీఎం కావాలని స్వామిని ప్రార్థించినట్టు చెప్పుకొచ్చారు. మరో అడుగు ముందుకేసిన ఆయన పులివెందుల, ఒంటిమిట్టల జెడ్పీటీసీ సీట్లు మంగళవారం జరగనున్న ఉప ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని మనసులోని మాట బయటపెట్టారు. అంతేకాదు కూటమి పాలన, ఆయా రాజకీయ పార్టీలపై కామెంట్స్ సైతం చేశారు. శ్రీవారి ఆలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలిస్తోంది.

# విన్నపాలు వినవలె

## కైకలూరును కృష్ణాలో కలపండి

విజయవాడ, ఆగస్టు 14, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు జిల్లాలో ఉండటం వల్ల నీటి సమస్యలు వస్తున్నాయని, పాలన సరిగా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన మరోసారి తెరపైకి వచ్చింది.. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీని నియమించడంతో పలు డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్ల మార్పులు, సరిహద్దులు మార్పులు, రెవెన్యూ డివిజన్ల అంశాలు పరిశీలించాలని రిక్వెస్ట్‌లు వస్తున్నాయి. తాజాగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో కలవాలని ప్రజలు కోరుతున్నారు. ముదినేపల్లి మండలం గుడివాడకు దగ్గరగా ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు కృష్ణా జిల్లాలో కలపాలని మొదటి నుండి కోరుతున్నారు. మిగిలిన మూడు మండలాల ప్రజలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. రైతులు కూడా కృష్ణా జిల్లాలో కలపాలని అడుగుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ జిల్లాల విభజన చేస్తుండటంతో ప్రజల ఆశలు చిగురించాయి. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలిపితే తమకు మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యుడైన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అంతేకాకుండా, ఆయనకు రాతపూర్వకంగా లేఖ కూడా పంపించారు. ప్రజల కోరిక మేరకు, ఎమ్మెల్యే సిఫార్సు ఉండటంతో ప్రభుత్వం కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలుపుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. ప్రభుత్వం కచ్చితంగా కైకలూరు నియోజక వర్గాన్ని కృష్ణా జిల్లాలో విలీనం చేస్తుంది అన్నారు.కైకలూరు నియోజకవర్గాన్ని ఏలూరులో విలీనం చేయడంతో నీటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లాలో నీటి వనరులు ఉండగా, కైకలూరును ఏలూరులో కలపడం వల్ల నీటి కోసం ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. కృష్ణా నది నుండి కైకలూరులోని నాలుగు మండలాలకు నీరు రావాల్సి ఉంది. రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే నీరు అందుతుంది. కైకలూరు శివారు ప్రాంతం కావడంతో నీటి ఇబ్బందులు తప్పవని ప్రజలు అంటున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తాగడానికి నీరు కూడా దొరకదని భయపడుతున్నారు. ప్రస్తుతం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. కృష్ణా నది నుండి కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని కాల్వలకు నీరు రావాలని ఉంది.కైకలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాలన సరిగా జరగడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. అధికారులు ఇక్కడ పనిచేయడానికి ఇష్టపడటం లేదట. దీనికి కారణం ఏలూరు జిల్లాలో ఉండటం. బదిలీ అయితే కృష్ణా జిల్లాలోని కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తుందని అధికారులు భావిస్తున్నారట. దీంతో కైకలూరును కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి. ఈ విషయం కమిటీ దృష్టికి రాగా.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# నగరంలో మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన

## కమిషనర్ ధ్యాన చంద్ర తో కలిసి పలుప్రాంతాల్లో పర్యటన


## భారీ వర్షంతో జలమయమైన ప్రాంతాలు పరిశీలించిన మంత్రి

విజయవాడ,మంత్రి నారాయణ విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. విద్యాధరపురం,బుడమేరు వంతెన,గాయత్రి నగర్ ప్రాంతాల్లో పరిస్థితినినీ పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ నగరంలో డ్రెయిన్లు ఆక్రమణలకు గురికావడం తో చాలా ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. ఆక్రమణలు తొలగించాలని ఇటీవలే కమిషనర్ కు ఆదేశాలిచ్చాను. విఎంసి తీసుకున్న ముందస్తు

చర్యలతో కొన్ని చోట్ల ఇబ్బందులు తప్పాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది అత్యవసర చర్యలు చేపట్టారు. వర్షాలు తగ్గిన వెంటనే విజయవాడలో ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తాం. వచ్చే వర్షా కాలం నాటికి నగర వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు.బుడమేరు వరద వస్తుందని జరుగున్న ప్రచారంలో వాస్తవం లేదు . విజయవాడలో లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం విఎంసి ముందస్తుగా 15 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసింది. సీఎం చంద్రబాబు కూడా వర్షాలపై ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నారని అన్నారు.

# జాతీయ రాజకీయాల్లోకి బాలయ్య

హైదరాబాద్, ఆగస్టు 14ఏపీలో రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి అనేక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో చాలామంది ప్రముఖుల నియోజకవర్గాల మార్పు అనివార్యం అయ్యేలా ఉంది. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ నియోజకవర్గం మారుతారని ప్రచారం జరుగుతోంది. అవసరం అనుకుంటే తెలంగాణలో బాలకృష్ణ పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో నందమూరి బాలకృష్ణ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలయ్య బాబు హిందూపురం అడ్డా అంటూ కార్యకర్తలు నినాదాలు చేయగా.. ఒక్క హిందూపురం ఏంటయ్యా..



తెలంగాణ, ఏపీలో ఏ నియోజకవర్గం నుంచైనా గెలుస్తానంటూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ గుర్తింపు సాధించుకున్నారు నందమూరి బాలకృష్ణ. ఇప్పటివరకు 109 చిత్రాల్లో నటించారు. ఇంకా నటిస్తూనే ఉన్నారు. ఒకవైపు సినిమాల్లో ఉంటూనే రాజకీయ ప్రవేశం చేశారు. తెలుగుదేశం పార్టీలో కీలక భూమిక పోషిస్తున్నారు. 2014లో తొలిసారిగా హిందూపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో సైతం రెండోసారి పోటీ చేసి గెలిచారు. జగన్ ప్రభంజనాన్ని తట్టుకుని ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మూడోసారి విజయం సాధించి ఫ్యాక్టరీ కొట్టారు నందమూరి బాలకృష్ణ. అయితే ఈసారి నందమూరి బాలకృష్ణ హిందూపురం ను విడిచిపెడతారని ప్రచారం నడుస్తోంది. ఆయన స్థానంలో భార్య వసుంధర హిందూపురం నుంచి పోటీకి దిగుతారని తెలుస్తోంది. అందుకు తగ్గట్టుగానే ఆమె తరచూ హిందూపురం నియోజకవర్గం లో పర్యటిస్తున్నారు.

# ఏ చిన్న అనారోగ్యమైనా యాంటీ బయాటిక్స్ వాడుతున్నారా? ఎంత డేంజర్ అంటే





యాంటీబయాటిక్స్ .. ప్రస్తుతం మన సమాజంలో యాంటీబయాటిక్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగం అనేక అనారోగ్య సమస్యలకు, ఆరోగ్య ప్రమాదాలకు కారణంగా మారుతుంది. సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ కొనుగోలు చేసి, వాటిని ఉపయోగించడం వల్ల వారిలో యాంటీబయాటిక్స్ రెసిస్టెన్స్ పెరుగుతుంది. యాంటీ బయాటిక్స్ విపరీతమైన వాడకం.. ఆరోగ్య ముప్పు ఇక గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేని ఆర్ఎంపీ వైద్యులు చిన్న చిన్న అనారోగ్యాలకు చాలా ఎక్కువ డోసేజ్ యాంటీ బయాటిక్స్ ఇస్తున్నారు. ఇది కూడా వారిలో యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ కు కారణం అవుతుంది. దీనివల్ల భవిష్యత్తులో యాంటీబయాటిక్స్ ఉపయోగిస్తే పనిచేయని పరిస్థితి చోటు చేసుకుంటుంది. ప్రజల ఆరోగ్యానికి పెరుగుతున్న అతిపెద్ద ఆందోళన. యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ వస్తే కష్టం యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అనేది బాక్టీరియా మార్పులు చెందినప్పుడు, మందుల ప్రభావాలకు ఇమ్యూన్‌గా మారినప్పుడు జరుగుతుంది. దీనివల్ల ఇతరత్రా వ్యాధులు సంక్రమించిన చికిత్స చేయడం కష్టం అవుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు తక్కువగా ఉండటం వల్ల యాంటీబయాటిక్స్ తో సొంత వైద్యం చేసుకుంటున్నారు. ప్రజలు తరచుగా డాక్టర్‌ను సంప్రదించకుండా స్థానిక దుకాణాల నుండి ఈ మందులను కొనుగోలుచేసి వాడడం కారణంగా భవిష్యత్తులో అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. 4 యాంటీ బయాటిక్స్ వల్ల మనకు తెలీకుండానే సైడ్ ఎఫెక్ట్స్ యాంటీ బయాటిక్స్ దుర్వినియోగం వ్యక్తులను మాత్రమే ప్రభావితం చేయదు, ఇది ప్రజా ఆరోగ్యానికి విస్తృతమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. మనకు తెలియకుండానే మన శరీరంలో వివిధ సైడ్ ఎఫెక్ట్స్ కు యాంటీబయాటిక్స్ కారణమవ ుతున్నాయి. అందుకే యాంటీబయ ాటిక్స్ ఎక్కువగా ఉపయోగించడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా చేయటం బెస్ట్... యాంటీబయాటిక్స్ వినియోగం వల్ల వచ్చే సమస్యలను క్లిష్టంగా మారిన తర్వాత పరిష్కరి ంచడం కష్టమవుతుంది. అందుకే యాంటీబయాటిక్స్ వినియోగం పైన, విక్రయం పై కఠినమైన నియంత్రణలు అవసరం. వైద్యులు, రోగులకు యాంటీబయాటిక్స్ తగిన విధంగా ఉపయోగించకపోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన పెంచాలి. గ్రామీణ ప్రాంతాలలో నేరుగా యాంటీ బయాటిక్స్ కొనుక్కునే విధానాన్ని నియంత్రించాలి. సాధ్యమైనంతవరకు ఆరోగ్య సమస్యలను నాచురల్ గానే తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి.

# కృష్ణాష్టమిని ఎప్పుడు జరుపుకోవాలి: దోసకాయను కోయడ వెనుక ఆచారం ఏంటీ?




ఈ నెల 16వ తేదీన కృష్ణ జన్మాష్టమి. పురాణాల ప్రకారం.. శ్రీకృష్ణుని 5,252వ జయంతి. ఈ సందర్భంగా భారత్ తో తో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఈ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, ఉపవాసాలు, భజనలు, దహీ హాండి ఉత్సవాలతో ఈ వేడుకలు జరుగుతాయి. 17వ తేదీన నిశిత పూజను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అర్ధరాత్రి దాటిన తరువాత అంటే 12:01 నుండి 12:46 వరకు నిశీత పూజా సమయం. ఈ సమయంలో ప్రార్థనలు చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ శ్రీకృష్ణుడి లీలా విశేషాలను స్మరించుకుంటారు. దహీ హాండి వేడుకలు 17న ఉదయం నిర్వహిస్తారు. శ్రీకృష్ణుడు అర్ధరాత్రి జన్మించాడనేది భక్తుల విశ్వాసం. అందుకే- నిశీత పూజా కార్యక్రమాలను జరుపుకొంటారు. ఆ సమయాన్ని అత్యంత పవిత్ర కాలంగా పరిగణిస్తారు. ఈ సమయంలో భక్తులు పాలు, తేనె, పవిత్ర జలాలతో కృష్ణుడిని అభిషేకిస్తారు. హరే కృష్ణ.. మహా మంత్రాన్ని జపిస్తారు. ఈ పండుగను గోకులాష్టమి, కృష్ణాష్టమి, అష్టమి రోహిణి, శ్రీకృష్ణ జయంతి వంటి పేర్లతో జరుపుకొంటారు. భాద్రపద మాసం కృష్ణ పక్షంలో అష్టమి తిథి నాటి అర్ధరాత్రి కృష్ణుడి జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. జన్మాష్టమిని స్మార్త, వైష్ణవ సంప్రదాయాల్లో రెండు రోజుల పాటు జరుపుకొంటారు. జన్మాష్టమి ఉపవాసం విడిచే పారాన సమయం తిథి, నక్షత్రాల మీద ఆధారపడి ఉంటుంది. శాస్త్ర ప్రకారం- అష్టమి తిథి సూర్యోదయం ముందు ముగుస్తుంది. అందువల్ల 17వ తేదీన తెల్లవారుజామున 6:05 నిమిషాల తర్వాత పారన చేయాల్సి ఉంటుంది. చాలా మంది నిశీత పూజ పూర్తయిన తర్వాత.. అంటే 16వ తేదీన అర్ధారత్రి దాటిన తరువాత 12:46 తర్వాత ఉపవాసం విడుస్తుంటారు. జన్మాష్టమి ఓ పండుగగా మాత్రమే పరిమితం కాలేదు. భగవద్గీతలో శ్రీకృష్ణుడి బోధనలను గుర్తు చేస్తుందీ పర్వదినం. ధర్మం, కర్మ, భక్తి, జ్ఞానం వంటి వివిధ అంశాలపై లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనే విషయాన్ని పదేపదే గుర్తు చేస్తుంటుంది. ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞానాన్ని అలవరచుకోవలని బోధిస్తుంది. జన్మాష్టమి రోజున దోసకాయను కోయడం కొన్ని రాష్ట్రాల్లో ఉన్న సంప్రదాయం. ఇది శ్రీకృష్ణుని జన్మకు ప్రతీకగా భావిస్తారు. అర్ధరాత్రి శ్రీకృష్ణుడు జన్మ సమయంలో దోసకాయను కోస్తారు. దాని విత్తనాలను తీసివేస్తారు. ఇలా చేయడం బొడ్డుతాడును కత్తిరించినట్లుగా భావిస్తారు. దోసకాయ.. బొడ్డుతాడుకు ప్రతీకగా పరిగణిస్తారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామివారిని సాక్షాత్తు ద్వాపరయుగపురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుంటూ ఈ ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తోన్నారు. ' ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేస్తారు. ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. నివేదనలు సమర్పిస్తారు. అలాగే- శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. 17వ తేదీన తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపైతిరుమాడ వీధులలో విహరిస్తారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని 17న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. మిగిలిన ఆర్జిత సేవల్లో ఎటువంటి మార్పు ఉండదు. అవి యధాతథంగా కొనసాగుతాయని టీటీడీ అధికారులు వెల్లడించారు.

# ధన కేంద్ర రాజయోగంతో ఈ రాశులవారిని నేటి నుంచి తలెత్తి కూడా చూడలేరు!



నవగ్రహాల్లో కీలక గ్రహమైన శుక్రుడు సంపదకు కారకుడు. విలాసవంతమైన జీవితానికి, కళలకు, ఫ్యాషన్ రంగానికి కూడా కారకుడు. జాతకంలో శుక్రుడు బలంగా ఉంటే ఆ జాతకానికి ఆర్థికంగా ఎటువంటి లోటు రాదు. ఈనెల 14వ తేదీన శుక్రుడు, యురేనస్ గ్రహం (ఇంద్రుడు) 45 డిగ్రీల కోణంలో కలుసుకోవడంతో ధన కేంద్ర రాజయోగం ఏర్పడింది. ఇది చాలా శక్తివంతమైన రాజయోగం. అంతేకాదు.. చాలా అరుదుగా ఏర్పడుతుందని పండితులు తెలియజేస్తున్నారు. దీనివల్ల ఏయే రాశులవారికి అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతున్నాయనే విషయాన్ని తెలుసుకుందాం. వృశ్చిక రాశి ఆర్థికంగా లాభాలు కలుగుతాయి. కుటుంబ జీవితం సంతోషంగా గడుస్తుంది. జీవిత భాగస్వామితో అనుబంధం బలపడుతుంది. ప్రేమలో ఉన్నవారు కూడా హ్యాపీగా ఉంటారు. సమాజంలో ఈ రాశివారికి మంచి గౌరవం కలగడంతోపాటు కీర్తి ప్రతిష్టలు కూడా కలుగుతాయి. అనుకున్న ప్రణాళికలన్నీ విజయవంతంగా పూర్తవుతాయి. గతంలో మొదలై నిలిచిపోయిన పెండింగ్ పనులు పూర్తవుతాయి. మనశ్శాంతిగా జీవితాన్ని గడుపుతారు. "సరిగ్గా పదిరోజుల్లో ఏనుగు కుంభస్థలం బద్దలుకొట్టి కుబేరులయ్యే రాశులివేనన్న శుక్రుడు!" కుంభరాశి ధన కేంద్ర రాజయోగంవల్ల ఈ రాశివారు ఊహించనిరీతిలో లాభాలను పొందుతున్నారు. సంపదను కూడబెడతారు. వ్యాపారస్తులు భారీ విజయాలను నమోదు చేస్తారు. కుటుంబ జీవితం చాలా బాగుంటుంది. సమాజంలో ప్రతిష్ఠ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు వస్తాయి. ఆర్థికంగా ఒక స్థాయికి చేరుకుంటారు. విద్యారంగంలో ఉన్నవారికి కలిసివస్తుంది. గతంలో కంటే ఇప్పుడు ఆర్థికంగా బలపడతారు. కన్యా రాశి అదృష్టం విపరీతంగా పెరుగుతుంది. దీనివల్ల మంచి ప్రయోజనాలు కలుగుతాయి. కుటుంబ సభ్యులంతా ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆధ్యాత్మికతవైపు మొగ్గుచూపుతారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. ఈ రాశివారు విద్యపై ఎక్కువ ఆసక్తి కనపరుస్తారు.

# నిద్ర లేవగానే ఈ పొరపాట్లు చేయకుండి – ఇక, రోజంతా హ్యాపీనే..!!




ప్రతీ ఒక్కరూ ఉదయం లేవగానే ఉత్సాహంగా ఉండాలని కోరుకుంటారు. ఆ జోష్ రోజంతా టానిక్ లా పని చేస్తుంది. ఉదయం సమయంలో మనం చేసే పనులు శారీరకంగా.. మానసికంగా మన పైన ప్రభావం చూపిస్తాయి. కాగా, ఉదయ లేవగానే కొన్ని పొరపాట్లు చేయవద్దని నిపుణులు సూచనలు చేస్తున్నారు. వీటికి దూరంగా ఉంటే మంచి జీవనశైలి అలవడుతుంది. ఫలితంగా రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు మేలు చేస్తుంది. ఉదయం నిద్ర లేచే సమయంలో వెల్లకిలా పడుకొని అదే స్థితిలో లేచి కూర్చొంటారు. దీని కారణంగా కండరాల సమస్య తలెత్తే అవకాశం ఉంది. కుడిపక్కకు నెమ్మదిగా లేవటం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఆపై కాస్త అటూ ఇటూ కదలడం వల్ల రాత్రంతా నిశ్చలంగా ఉన్న శరీర భాగాలకు రక్తప్రసరణ మెరుగవుతుంది. త్వరగానే నిద్ర లేచినా ఆఫీసు టైం వరకు ఏదో ఒక పని చేస్తూ ఆఖరి క్షణాల్లో కంగారుగా రెడీ అవుతుంటారు. అయితే ఇలా చేయడం వల్ల మానసిక ఒత్తిడికి గురవతారని నిపుణులు చెబుతున్నారు. ముందు రోజు రాత్రి సమయంలోనే అన్నీ సిద్ధం చేసుకొని ఉంటే నెక్స్ట్ డే ఉదయం ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా నిద్ర లేవడానికి, పనులు తొందరగా ముగించుకోవడానికి ఆస్కారం ఉంటుంది. టైం లేదంటూ కొందరు బ్రేక్ ఫాస్ట్ ను మానేసి జాబ్ కు వెళ్తారు. బ్రేక్ ఫాస్ట్ మానేస్తే దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు ఒబెసిటీ, డయాబెటీస్ వంటి సమస్యలు తెచ్చి పెట్టే ప్రమాదం ఉంది. ఉదయం లేవగానే చాలా మంది ఫోన్లో వచ్చే నోటిఫికేషన్లు చెక్ చేసుకోవడం, చాటింగ్ చేయడం, కాల్స్ మాట్లాడడం. కొన్ని కాల్స్ తో ఉదయాన్నే మూడ్ ఆఫ్ అవుతుంది. దీంతో, అత్యవసర కాల్స్, మెసేజెస్?చేసే పనుంటే తప్ప ఉదయం లేవగానే మొబైల్స్ జోలికి వెళ్లకపోవడం మంచిదని చెబుతున్నారు. ఉదయాన్నే చేసే వ్యాయామం రోజంతటికీ కావాల్సిన శక్తిని, ఉత్సాహాన్ని అందిస్తుంది. ఒకేసారి ఎక్కువ బరువులెత్తడం, కఠినమైన వ్యాయామాలు చేయడం వంటివి చేయొద్దని సూచిస్తున్నారు. అందుకు బదులు నెమ్మదిగా కదిలించే ప్రయత్నం చేయాలని, ఇందుకోసం వ్యాయామానికి ముందు కాసేపు వార్మప్ చేయడం, యోగా, ధ్యానం వంటివి చేయడం మంచిది. దీంతో కండరాలు రిలాక్స్ అయ్యే అవకాశం ఉంటుందని, ఆపై అసలైన వ్యాయామ రోటీన్?ని పాటించేయచ్చని.. ఇలా ఈ చిన్న పొరపాట్లకు దూరంగా ఉంటే ప్రతీ రోజు ఆరోగ్యంగా.. ఆనందంగా గడిపేయచ్చు.

# 11రోజుల్లో వీరింటికి వెళ్లి కాలింగ్ బెల్ కొట్టనున్న లక్ష్మీదేవి!



వేద జ్యోతిషశాస్త్రంలో నవగ్రహాలకు ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. అందులో ముఖ్యంగా శుక్రుడికి కూడా ఒక ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ఆగస్టు 23వ తేదీన శుక్రుడు పుష్య నక్షత్రంలో సంచారం చేస్తాడు. పుష్య నక్షత్రంలో శుక్ర సంచారం కారణంగా కొన్ని రాశుల వారికి శుభ ఫలితాలు వస్తాయి. విలాసాలకు, సంపదలకు అధిపతి అయిన శుక్రుడు పుష్య నక్షత్ర సంచారం చేస్తే ఏ రాశులవారికి కలిసి వస్తుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. కర్కాటక రాశి శుక్రుడి నక్షత్ర సంచారం కారణంగా కర్కాటకరాశి జాతకులు సానుకూల ఫలితాలను పొందుతారు. ఈ సమయంలో కర్కాటకరాశి వారికి కొన్ని శుభవార్తలు అందుతాయి. వీరి ఆర్థిక పరిస్థితుల్లో మెరుగుదల కనిపిస్తుంది. ఈ సమయంలో సంపద స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. సామాజికంగా పేరు ప్రతిష్టలు వస్తాయి. పెళ్ళికాని వారికి వివాహ ప్రతిపాదనలు వస్తాయి. ఉద్యోగం చేసేవారికి పదోన్నతులు వస్తాయి. వ్యాపార విస్తరణకు అవకాశం ఉంటుంది. ఆరోగ్యం బాగుంటుంది. వివిధ సమస్యల నుంచి బయటపడతారు. కన్యారాశి శుక్రుడి నక్షత్ర సంచారం కారణంగా కన్యారాశి జాతకులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ సమయంలో వారి ఆదాయ స్థాయి పెరుగుతుంది. గతంలో పెట్టిన పెట్టుబడి నుండి ఆదాయం వస్తుంది. కొత్త ఒప్పందాల నుండి లాభాలను ఆర్జించవచ్చు. ఈ సమయంలో కొన్ని శుభవార్తలు వింటారు. శుక్ర సంచారం కారణంగా కుటుంబ జీవితంలో సంతోషం ఉంటుంది. శుక్ర సంచారం కారణంగా కన్యా రాశి వారు తమ జీవిత భాగస్వామితో నాణ్యమైన సమయాన్ని గడుపుతారు. తులారాశి శుక్రుడి నక్షత్ర సంచారం కారణంగా తులా రాశి జాతకులు ఎప్పటినుంచో సంపూర్ణంగా ఉన్న పనులను పూర్తిచేస్తారు. ఈ సమయంలో ఉద్యోగులకు పదోన్నతులు వస్తాయి. ఆదాయ స్థాయి పెరుగుతుంది. ఈ సమయంలో ఏ పని చేసిన మంచి ఫలితాలు వస్తాయి. వ్యాపారవేత్తలు నూతన ఒప్పందాలు, భాగస్వామ్యాలను ఈ సమయంలో చేసుకోవచ్చు. కొత్త ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారికి ఉద్యోగం వస్తుంది. ఈ సమయంలో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టే వారికి ఈ సమయం లాభదాయకంగా ఉంటుంది. పెళ్ళికాని వారు అందరికీ వివాహ ప్రతిపాదనలు వస్తాయి. వ్యక్తిగత జీవితంలో ప్రణాళికలు విజయవంతమవుతాయి. ఆరోగ్యం బాగుంటుంది.








# రజనీకాంత్.. ఇది నెవ్వర్ బిఫోర్..

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ కు ఉన్న క్రేజ్ అండ్ ఫాలోయింగే వేరు. అటు మాస్.. ఇటు క్లాస్.. రెండు ఫ్యాన్ బేస్ లు ఆయన సొంతం. తలైవా నటించిన సినిమా వస్తుందంటే చాలు.. అంతా భారీ అంచనాలు పెట్టుకుంటారు. థియేటర్స్ కు క్యూ కడతారు. రిలీజ్ అయిన అన్న థియేటర్స్ లో తమ ఈలలు, అరుపులతో దద్దరిల్లేలా చేస్తారు. ఇప్పుడు రజినీ మరోసారి బాక్సాఫీస్ వద్ద మోత మోగించేందుకు సిద్ధమయ్యారన్న విషయం తెలిసిందే. కూలీ మూవీతో మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజినీకాంత్ నటించిన గ్యాంగ్ స్టర్ డ్రామా.. ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో థియేటర్స్ లో సందడి చేయనుంది. కూలీ సినిమాలో దేవా పాత్రలో రజినీ ఒదిగిపోయినట్లు ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ ద్వారా క్లారిటీ వచ్చేసింది. మరోసారి తన టాలెంట్ తో బ్లాక్ బస్టర్ హిట్



అందుకోనున్నారని అర్థమైపోయింది. ముఖ్యంగా బాక్సాఫీస్ ను రజినీకాంత్ శాసిస్తారని అంతా అంచనా వేస్తున్నారు. భారీ వసూళ్లు రాబట్టనున్నారని అంటున్నారు. అయితే 74 ఏళ్లలో అలాంటి హైప్ క్రియేట్ చేసుకోవడమంటే అరుదైన విషయమనే చెప్పాలి. ఆ వయసులో కూడా పరిశ్రమను శాసించడం చాలా తక్కువ. అనేక మంది అనుభవజ్ఞులైన నటులు క్రమంగా సహాయ పాత్రలు చేస్తున్నారు. కానీ రజినీకాంత్ అందుకు విరుద్ధంగా వరుస చిత్రాలతో అందరికీ గట్టి పోటీ ఇస్తున్నారు. తన కెరీర్ లో ఈ దశలో కూడా సరైన ప్రాజెక్టుల ను ఎంచుకుని సత్తా చాటుతున్నారు. ఏజ్ తో ఎలాంటి సంబంధం లేదని ప్రూవ్ చేశారు. ఆయన టాలెంట్, మాస్ కనెక్టివిటీ అసమానమైన సినిమా ప్రయాణానికి నిదర్శనంగా నిలుస్తాయని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఇప్పుడు కూలీ మూవీ అడ్వాన్స్ బుకింగ్స్ లోనూ జోరు చూపిస్తున్నారు. దర్శకుడు లోకేష్ కనగరాజ్ సృజనాత్మక దృష్టి, అనిరుధ్ సంగీతం, స్టార్ క్యాస్టింగ్ కూడా కూలీకి హిట్ ఫ్యాక్టర్స్ అయినా.. రజినీకాంత్ మెయిన్ ఫ్యాక్టర్ అనే చెప్పాలి. మొత్తానికి 74 ఏళ్ల వయసులో నెవ్వర్ బిఫోర్ అనేలా జోష్ చూపిస్తున్న రజినీకాంత్.. కూలీ మూవీతో ఎలాంటి విజయం అందుకుంటారో వేచి చూడాలి.


# ఈ క్షణం మరువలేనిది.. రకుల్ పోస్ట్ వైరల్!

ప్రముఖ బాలివుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ తెలుగులో వరుస సినిమాలు చేసి భారీ పాపులారిటీ అందుకుంది. కెరియర్ పీక్స్ లో ఉండగానే బాలీవుడ్ కి మకాం మార్చిన ఈమె.. అక్కడే ప్రముఖ నిర్మాత, నటుడు అయినా జాకీ భగ్నానినీ పెళ్లి చేసుకుంది. వివాహం తర్వాత అడపాదడపా సినిమాలు చేస్తున్న ఈమె... మరొకవైపు ఇంస్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటూ పలు ఫోటోలు పంచుకుంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా ఈమె షేర్ చేసిన ఒక పోస్ట్ వైరల్ గా మారింది. మరి ఆ పోస్ట్ ఏంటి? రకుల్ షేర్ చేసిన పోస్ట్ వెనుక ఉన్న అర్థం ఏంటి? అనే విషయం ఇప్పుడు చూద్దాం.. రకుల్ వివాహం తర్వాత.. మొదటిసారి ఆ పండుగ చేసుకున్నానంటూ తాజాగా తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. అసలు విషయంలోకి వెళ్తే.. రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా తన అత్త, భర్తతో కలిసి మొదటిసారి కజారి తీజ్ ని జరుపుకుంది.. దానికి సంబంధించి తాజాగా తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఈ విధంగా పోస్ట్ పెట్టింది."మీ అందరికీ హ్యాపీ తీజ్.. నా పూజ భగ్నానీ ( రకుల్ ప్రీత్ సింగ్ అత్త)తో మొదటిసారి తీజ్ జరుపుకుంటున్నాను.. ఫస్ట్ టైం అత్తగారు అలాగే జాకీ భగ్నానీతో కలిసి ఈ పండగ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది.. ఈ క్షణం మరువలేనిది " అంటూ చెప్పుకొచ్చింది.. అంతేకాకుండా భర్త జాకీ భగ్నానీ అలాగే అత్తగారితో కలిసి చేసుకున్న తీజ్ పండగకు సంబంధించిన ఫోటోలను కూడా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసుకుంది. ఈ తీజ్ వేడుకల్లో రకుల్ ప్రీత్ సింగ్ ఎరుపు రంగు సల్వార్ కమీజ్ వేసుకొని ఎంతో అందంగా కనిపించింది.. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ పెట్టిన ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక రకుల్ ప్రీత్ సింగ్ చేసుకున్న కజారి తీజ్ పండుగ సమయంలో ఏం చేస్తారంటే.. పెళ్లి



చేసుకున్న స్త్రీలు పార్వతి దేవికి సోలా శ్రింగర్ అంటే వధువు లాగా అలంకరించి పూజిస్తారు.. అలాగే తమ వైవాహిక బంధం బాగుండాలని ఆ దేవత ఆశీర్వాదం తీసుకుంటారు.. ఇక రకుల్ ప్రీత్ సింగ్ సినిమాల విషయానికి వస్తే.. దేదే ప్యార్ దే 2 సినిమాకి సీక్వెల్ గా వస్తున్న దేదే ప్యార్ దే-2 లో రకుల్ ప్రీత్ సింగ్ నటిస్తోంది.. ఇక ఈ దేదే ప్యార్ దే-2 మూవీ ఈ ఏడాది నవంబర్ 14న విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాలో అజయ్ దేవగన్, రకుల్ ప్రీత్ సింగ్, టబు, అలోక్ నాథ్ వంటి వాళ్ళు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే తమన్నా, ప్రకాష్ రాజ్ లు గెస్ట్ రోల్స్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇక రకుల్ ప్రీత్ సింగ్ వ్యక్తిగత విషయానికి వస్తే..ఆమె బాలీవుడ్ నటుడు నిర్మాత అయినటువంటి జాకీ భగ్నానీతో కొన్ని సంవత్సరాలు డేటింగ్ చేసి, గత ఏడాది అనగా 2024 ఫిబ్రవరి 21న గోవా లో గ్రాండ్ గా పెళ్లి చేసుకుంది.

# 'బిచ్చగాడి' మరో ప్రయత్నం



తమిళ హీరో విజయ్ ఆంటోనీ ఫలితంతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడు. ఈ ఏడాదిలో ఇప్పటికే మార్గన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విజయ్ ఆంటోనీ త్వరలోనే 'శక్తి తిరుమగన్' సినిమాతో రాబోతున్నాడు. వచ్చే నెల మొదటి వారంలో విడుదల చేయాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాను తెలుగులోనూ విడుదల చేయబోతున్నారు. ఈ సినిమా తమిళ్, తెలుగు రిలీజ్ డేట్ దాదాపుగా రెండు వారాలు ఆలస్యం కాబోతున్నట్లు ప్రకటన వచ్చింది. సెప్టెంబర్ 19న ఈ సినిమాను తెలుగు. తమిళ ప్రేక్షకుల ముందుకు ఒకేసారి తీసుకు రాబోతున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. బిచ్చగాడు తర్వాత మరో విజయం అరుణ్ ప్రభు దర్శకత్వంలో రూపొందిన శక్తి తిరుమగన్ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ముఖ్యంగా తమిళ్ ప్రేక్షకులు ఈ సినిమా విడుదల కోసం వెయిట్ చేస్తున్నారు. వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్, స్పిరిట్ మీడియా సంస్థలు తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. పొలిటికల్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సినిమాలో విజయ్ ఆంటోనీ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. బిచ్చగాడు తర్వాత తెలుగులో విజయ్ ఆంటోనికి ఆ స్థాయి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయని నిర్మాతలు చాలా బలంగా చెబుతున్నారు. బిచ్చగాడు 2 తర్వాత మళ్లీ ఆ స్థాయి విజయాన్ని విజయ్ ఆంటోనీ అందుకోలేక పోయాడు. భద్రకాళి టైటిల్‌తో విజయ్ ఆంటోనీ శక్తి తిరుమగన్ సినిమాను తెలుగులో భద్రకాళి అనే టైటిల్‌తో విడుదల చేయబోతున్నారు. అవినీతి, అక్రమాలపై పోరాడే హీరో కథతో ఈ సినిమా రూపొందించారని తెలుస్తోంది. ఈ సినిమాకు ఎప్పటిలాగే సంగీతాన్ని విజయ్ ఆంటోనీ సంగీతాన్ని అందించాడు. అంతే కాకుండా ఈ సినిమాను విజయ్ ఆంటోనీ సొంత బ్యానర్‌లో నిర్మించారు. ఈ సినిమా విజయ్ ఆంటోనీకి 25వ సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. అంతే కాకుండా దర్శకుడు అరుణ్ ప్రభు గత చిత్రాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కమర్షియల్‌గానే కాకుండా విమర్శకుల ప్రశంసలు దక్కించుకునే విధంగా ఆయన గత చిత్రాలు ఉన్నాయి. అందుకే ఈ సినిమాపై మొదటి నుంచి అంచనాలు భారీగా ఉన్నాయి.

# బ్లాక్ అంటే అందుకే ఇష్టం.. సీక్రెట్ రివీల్ చేసిన శృతిహాసన్!

ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరోయిన్ శృతిహాసన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. సింగర్ గా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఈమె.. ఆ తర్వాత తనకంటూ ఒక గుర్తింపును సొంతం చేసుకునే ప్రయత్నం చేసింది. అందులో భాగంగానే మొదట పలు చిత్రాలలో హీరోయిన్ గా నటించింది. కానీ పెద్దగా వర్కౌట్ కాలేదు. దాంతో ఐరన్ లెగ్ అనే ముద్ర వేసుకుంది. ఇక పవన్ కళ్యాణ్ 'గబ్బర్ సింగ్' సినిమాతో లైమ్ లైట్ లోకి వచ్చిన తర్వాత వరుస పాన్ ఇండియా సినిమాలు ప్రకటిస్తూ బిజీగా మారిపోయింది శృతిహాసన్.సలార్ సినిమాతో పాన్ ఇండియా బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న ఈమె.. బాలకృష్ణతో వీరసింహారెడ్డి, చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమాలు చేసి ఒకే ఏడాది బాక్సాఫీస్ క్వీన్ గా నిలిచింది. దీనికి తోడు ఇప్పుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో హీరోయిన్ గా అవకాశం అందుకుంది. ఈ సినిమా ఆగస్టు 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొన్న ఈమె.. తనకు ఇష్టమైన కలర్ గురించి.. ప్రత్యేకించి ఆ కలర్ ను ఇష్టపడడం వెనుక అసలు కారణాలు చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది. నిజానికి శృతిహాసన్ ఇంస్టాగ్రామ్ ఓపెన్ చేసిందంటే చాలు ఆమె ప్రతి ఫోటో దాదాపు నలుపు రంగులోనే ఉంటుంది. సుమారు 90 శాతం ఫోటోలు ఈ బ్లాక్ కలర్ లోనే కనిపిస్తాయి. దీన్ని బట్టి చూస్తే ఈమెకు నలుపు అంటే ఎంత ఇష్టమో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ నలుపు రంగు దుస్తులు ధరించడం వెనుక అసలు కారణాన్ని చెబుతూ.. బ్లాక్ కలర్ అంటే నాకు చాలా ఇష్టం. ఎందుకంటే మనం ఈ కలర్ వేసుకుంటే ఎంతమందిలో.. ఎక్కడ ఉన్నా చాలా ప్రత్యేకంగా కనిపిస్తాము. ముఖ్యంగా నా స్కిన్ టోన్ కి ఆ రంగు మరింత అద్భుతంగా సూట్ అవుతుంది. వాస్తవానికి నలుపు చాలామంది అశుభంగా పరిగణిస్తారు. కానీ నాకు మాత్రం ఇది ఒక సెంటిమెంట్ గా మారిపోయింది. బ్లాక్ డ్రెస్ వేసుకున్నప్పుడు నాలో ఎక్కడలేని ధైర్యం వస్తుంది. ఇక మిగతా రంగులతో పోల్చుకుంటే బ్లాక్ డ్రెస్ వేసుకున్నప్పుడు నేను మరింత రెట్టింపు ఉత్సాహంగా ఉంటాను. దీనికి తోడు డార్క్ కలర్స్ వేసుకున్నప్పుడు బయటకు వెళ్తే మరకలు పడినా ఎవరికీ సులభంగా కనిపించవు.



# పోడు రైతుల అరెస్ట్ పిరికిపంద చర్య

## వరంగల్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ రైతులను ముంచింది

## కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం

,ఆసిఫాబాద్. ఆగస్టు 14, తమ పోడు భూములకు పట్టాలిచ్చి,అటవీ అధికారుల దౌర్జన్యాల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి దిందా గ్రామం నుండి హైదరాబాద్ కు 400 కిలోమీటర్ల పాదయాత్రగా వెళ్తున్న పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం పిరికిచర్య అని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖండించారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్ కు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు.రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటన్నారు. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా పోలీసులచే అరెస్టు చేయడం దారుణమన్నారు. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్ట్ చేసిందన్నారు. గతంలో కేసిఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని,రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. నిజంగా రేవంత్ రెడ్డి మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి అయితే రైతులను కలిసి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారన్నారు.రేవంత్ రెడ్డికి మానవత్వం లేదన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ,రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు.

# శ్రీధర్ బాబు కి అరుదైన గౌరవం దక్కడం సంతోషకరం.

## ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

కమాన్ పూర్ ఆగస్టు 14, తెలంగాణ రోల్ మాడల్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అహర్నిశలు నిద్రాహారాలు మాని రాష్ట్ర అభివృద్ధికి ఎంతో విచ్చేస్తున్న మన ఐటి శాఖ మత్యులు శ్రీధర్ బాబుకి ఇండియా 100 మోస్ట్ ఇన్ ఫ్లూ యూనియల్ పీపుల్ ఏఐ జాబితాలో చోటు ఎక్కడ ఎంతో గర్వకారణం అని ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు మంథని నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నాము కేవలం రెండు సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ తరఫున తెలియజేస్తూ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు చేస్తారని ఆశిస్తూ. మా మా నాయకు న్నీ అభివృద్ధి విషయంలో విమర్శిస్తున్న గులాబీ నాయకులకు చెంపపెట్టు అని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ వివరించారు.

# పాత పెన్షన్ హామీ విస్మరిస్తే పోరాటమే

పెద్దపల్లి ఆగస్టు 14, (న్యూస్ పల్స్)రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆపేది లేదంటూ పిఆర్ టీ యూ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు గండు కృష్ణమూర్తి అన్నారు. 35, 40 ఏళ్ళు సేవచేసి పదవి విరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగి ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ పొందబోతున్నాడని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామని మేనిఫెస్టో లో పెట్టి అధికారంలోకి రాగానే తాత్సారం చేస్తూ ఉద్యోగుల అత్మాభిమానం దెబ్బతీస్తే సహించేది లేదని అయన అన్నారు. పీఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ రూపొందించి న సిపిఎస్ వ్యతిరేక మహాధర్నా గోడ ప్రతి బుధవారం జిల్లా కేంద్రంలోని పాత మండల రిసోర్స్ సెంటర్ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు.సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇందిరపార్క్ వద్ద మహాధర్నా కు పెద్దపల్లి జిల్లా నుండి పెద్దసంఖ్యలో సిపిఎస్ ఉద్యోగులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, రాములు, శ్రీరాముల రాజయ్య, దొమ్మటి రాజేందర్, వేగోలపు సత్యనారాయణ, నీలం నరేందర్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, రాజమౌళి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ ఆలయంలో జన్మాష్టమి వేడుకలు ప్రారంభం

కుభీర్ : నిర్మల్ జిల్లా కుభీర్ మండలకేంద్రం కానోబా గల్లీలో ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీకృష్ణ ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో పూజారులు అభిషేకం పుష్పార్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలో వార్కరి సంప్రదాయ బద్ధులైన విట్టల్ మహారాజ్ కీర్తన, భజన కార్యక్రమాలను కొనసాగించారు.మూడు రోజుల పాటు ఘనంగా జరిగే ఈ వేడుకలకు కుభీర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. అష్టమి రోజైన శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, పట్టు వస్త్రాల సమర్పణ, ఊయల కార్యక్రమంతో పాటు భక్తులకు అన్న ప్రసాద వితరణ జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తిప్పబోజన్న, సభ్యులు పుప్పాల పిరాజి, భజన మండలి సభ్యులు గిరి పోశెట్టి, ఆలయ కమిటీ సభ్యులు వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.



# ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి: ఆర్జీ-3 జి.యం.

కమాన్ పూర్ ఆగస్టు 14,ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి-1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు గురువారం నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.తిరుపతి రావు, గడ్డం తిరుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ పాపయ్య , సంక్షేమ అధికారి సాయి స్వరూప్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి : కాదూరి అచ్చయ్య




ఆలేరు టౌన్, ఆగస్టు 14 : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఆలేరు మండలాధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆలేరులోని రైల్వే గేట్ నుండి బస్టాండ్ వరకు జాతీయ జెండాలతో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రమే జాతీయ జెండాను ఆవిష్కరించే వారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హార్ ఘర్ తిరంగాతో ప్రతి ఒక్కరూ జెండాను తమ ఇంటిపై ఎగురవేయాలని కోరారు. స్వాతంత్ర సమర యోధులను స్మరించుకుని వారి విగ్రహాలను శుద్ధి చేయాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగలాగా జరుపుకోవాలన్నారు.విభిన్న మతాలు, కులాలు ఉన్న దేశంలో భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశం భారతదేశమే అన్నారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కో కన్వీనర్ కామిటికారి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దశరథ, జిల్లా కౌన్సిల్ మెంబర్ బర్ వడ్డెమన్ నరేందర్, భోగ శ్రీనివాస్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు ఏలగల వెంకటేశ్, శేషత్వ అమరేందర్, నాయకులు సుభాష్, బైరి మహేందర్ గౌడ్, వడ్డేపల్లి కిషన్, పంపరి లక్ష్మీనారాయణ, కళ్లెపు యాదగిరి, ఐలి సందీప్, ద్వారపు రమణ, పూల హనుమంతు, గాజుల సారయ్య, కృష్ణమూర్తి, సుక్కరాజు, గడ్డం సందీప్, కోళ్ల సందీప్, గిరిపోయిన పరశురాములు, శ్రావణ్ కుమార్, రవితేజ, భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ అరెస్ట్..

దేశవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేసిన రేణుకా స్వామి హత్య కేసులో తాజాగా కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న నటి పవిత్రా గౌడను గురువారం బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. సుప్రీంకోర్టు, కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసిన వెంటనే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కేసులో పవిత్రా గౌడకు కర్ణాటక హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే, కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ొఒఖ) పై గురువారం (ఆగస్టు 14) విచారణ చేపట్టిన



సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్‌ను రద్దు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. 'హైకోర్టు తీర్పులో స్పష్టమైన లోపాలు ఉన్నాయి. ఆమెకు బెయిల్ ఇవ్వడానికి సరైన న్యాయ కారణాలు లేవు' అని జస్టిస్ జేబీ పార్దివాలా,ఆర్ మహాదేవన్ ధర్మాసనం అభిప్రాయపడింది. దీని తర్వాత పోలీసులు నటి పవిత్ర గౌడను ఆమె ఇంటి వద్ద అరెస్టు చేశారు.ఈ కేసులో రెండో నిందితుడు అయిన కన్నడ స్టార్ నటుడు దర్శన్ తూగుదీపకు మంజూరైన బెయిల్‌ను కూడా సుప్రీంకోర్టు అదే రోజున రద్దు చేసింది. 'అతనికి బెయిల్ ఇస్తే న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది' అంటూ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దర్శన్‌ను మైసూర్‌లో అరెస్ట్ చేయగా.. పవిత్రా గౌడను బెంగళూరులోని ఆర్ఆర్‌నగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో సుప్రీంకోర్టు మొత్తం 7 మంది నిందితుల బెయిల్ రద్దు చేసింది.సుప్రీం ధర్మాసనం రేణుకాస్వామి హత్య కేసులో నిందితులను వెంటనే కస్టడీలోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించడంతో పాటు.. కింది కోర్టులో విచారణను వేగవంతం చేయాలని సూచించింది. అలాగే, నిందితులకు జైలులో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.2024 జూన్‌లో రేణుకా స్వామి అనే వ్యక్తి పవిత్రా గౌడకు అసభ్య మెసేజ్‌లు పంపాడన్న కారణంగా.. నటుడు దర్శన్, పవిత్రా గౌడ, మరికొందరు కలిసి అతడ్ని కిడ్నాప్ చేసి బెంగళూరులోని ఓ షెడ్‌లో మూడు రోజులపాటు నిర్బంధించి చిత్రహింసలు పెట్టారు. హింసను తట్టుకోలేక రేణుకా స్వామి మరణించడంతో.. అతడి మృతదేహాన్ని మురికి కాలువలో పడేసినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటివరకు దర్శన్, పవిత్రా గౌడతో పాటు మరో 15 మంది అరెస్ట్ అయ్యారు. ప్రజలు, పౌరసంఘాలు ఈ కేసులో న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నాయి. పవిత్రా గౌడ, దర్శన్ వంటి ప్రముఖులు ఇందులో ఉండటంతో ఈ కేసు మొదటి నుంచి వార్తలలో నిలుస్తోంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో దర్యాప్తు మరో దశలోకి ప్రవేశించినట్లయింది.

# మాదక ద్రవ్య నిర్మూలన పై అవగాహనా కార్యక్రమం

కమాన్ పూర్ , మాదక ద్రవ్యాల వినియోగం సామాజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తుందని మత్తుపదార్థాలు సమాజంలో వినాశకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ సతీష్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలం లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో లో మాదకద్రవ్య రహిత సమాజం కోసం నశాముక్త్ భారత్ చేపడుతున్న కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ యువత జీవితాన్ని నాశనం చేస్తాయని మత్తుకు బానిసలైతే నేరాలు, ఆకృత్యాలకు దారి తీస్తాయని అన్నారు. బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్తురహిత సమాజం కోసం పాటుపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్స్, గసిగంటి రమేష్ పడాల సతీష్ టి శంకర్ నంబయ్య రజిత కుమారి రజిని వందన భరోసా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అశ్రీత అస్మా, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల అడుగుజాడల్లో ముందుకు సాగాలి




కుభీర్ : స్వాతంత్ర భారత దేశం కోసం ఎందరో మహనీయుల త్యాగాల స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని బీజేపీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిపెల్లి గంగాధర్( పిలుపునిచ్చారు. కుభీర్ మండల కేంద్రంలో గురువారం అఖండ భారత్ ( కార్యక్రమంలో భాగంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో అన్న బహుసాటే కూడలిలో కాషాయ జెండాను ఎగరవేసి మాట్లాడారు.ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వతంత్ర భారతావని రూపుదిద్దుకొందని అన్నారు. మహనీయుల ను స్మరించుకొని వారి అడుగు జాడల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని మండల శాఖ అధ్యక్షుడు నాగభూషణ్, బీజేపీ మండల అధ్యక్షుడు ఏశాల దత్తు, దొంతుల దత్తాత్రి, బోయిడి అభిషేక్, హిందు వాహిని కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ఘోర ప్రమాదం..

## 20 మంది ఉద్యోగస్థులు క్షేమం



పాలమూరు : జిల్లాలో ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. ఈ ఘటనలో 20 మంది ఉద్యోగస్థులు క్షేమంగా బయటపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి జాతీయ రహదారిపై జరిగిన వివరాలు ఇలా ఉన్నాయి . జాతీయ రహదారి నుంచి ఐటీ ఆఫీసు వెళ్లే మార్గంలో తెల్లవారుజామున నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి దివిటిపల్లి చెరువు అలుగు పారింది. ఒక్కసారిగా నీళ్లు రోడ్డు పైకి వచ్చాయి.ఉదయం అమర్‌రాజ బ్యాటరి కంపెనీ బస్ ఆ మార్గంలో వెళుతున్న సమయంలో ఒక్కసారిగా రోడ్డు కుంగి బస్సు ముందరి భాగం నీళ్లలో పడింది. ఆ సమయంలో దాదాపు 20 మంది ఉద్యోగస్థులుండగా ఎమర్జెన్సీ డోర్ ద్వారా సురక్షితంగా బయటపడ్డారు. కొందరికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గురువారం మధ్యాహ్నం క్రేన్ సహాయంతో బస్సును బయటకు తీశారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు



కోదాడ, ఆగస్టు 14 : కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కోదాడలోని మల్లయ్య యాదవ్ నివాసంలో పార్టీ పట్టణాధ్యక్షుడు ఎస్కే నయీం, సీనియర్ నాయకుడు పైడిమర్రి సత్యబాబు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన ఐదు సంవత్సరాల పాలన కాలంలో నియోజకవర్గంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నాయని, అకాల వరదలు వచ్చిన సందర్భంలోనూ ప్రత్యక్షంగా బాధితులను ఆదుకున్న విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు మాజీ ఎమ్మెల్యేకు వెన్నుదన్నుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కడపు బాబు, కర్ల సుందర్ బాబు, గోపాల్, భాగ్యమ్మ, లలిత, చంద్రశేఖర్, మామిడి రామారావు, వెంకట్, ఉపేందర్ గౌడ్, భూపాల్ రెడ్డి, జానకి, రామాచారి, తొగరు రమేశ్, సురేశ్ నాయుడు, జానీ, కలీం, రాజేశ్, శ్రీధర్, క్రాంతి, శంకర్ పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, సీపీ

కరీంనగర్ ,నగరంలోని లోతట్టు ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం పర్యటించారు. గతంలో టూ టౌన్ ప్రాంతంలో భారీ వర్షాల వల్ల ఇళ్లలోకి వరద నీరు చేరిన నేపథ్యంలో వరద నీరు ఇళ్లల్లోకి చేరకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు

# ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి టి.జి భరత్



కర్నూలు(విజయసారథి):కర్నూలు నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌కు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్, డీఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సీఐతో పాటు నగరంలోని పోలీస్ స్టేషన్ల సీఐలతో సమావేశం నిర్వహించారు. కర్నూలు నగరం విస్తరించి రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందన్నారు. ఓల్డ్ టౌన్‌తో పాటు సిటీలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. దీన్ని పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఓల్డ్ సిటీలో వన్‌వే పెట్టడంతో పాటు వన్ సైడ్ పార్కింగ్ పెట్టాలని చెప్పారు. ఆటోల లైన్ సపరేట్‌గా పెట్టాలన్నారు. ఇందుకోసం అవసరమైన మార్కింగ్స్ ఏర్పాటుచేయాలన్నారు. ఇక ప్రధాన రోడ్లలో తోపుడుబండ్ల వల్ల ట్రాఫికు ఇబ్బంది కలగకుండా వారికి కేటాయించిన ప్రాంతాల్లోనే అమ్ముకునేలా మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. నగరంలోని రెడ్‌జోన్ లిస్టును పోలీస్ శాఖకు అందించి ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు చెప్పారు.ఆర్టీసీ బస్సులను సిటీలో నుండి కాకుండా సిటీ బయట వెళ్లేందుకు ప్రణాళిక తయారుచేయాలని ఆర్టీసీ ఆర్.యం శ్రీనివాసులుకు చెప్పారు. అన్ని బస్సులు ఒకేసారి బయటకు రాకుండా కొన్నింటిని సిటీలో నుండి మరికొన్నింటిని సిటీ బయట నుండి వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉందని చెప్పారు. దీనిపై నగరంలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఇక సర్కిల్స్ వద్ద అవసరమైనంత స్థలాన్ని ఉపయోగించుకొని వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలపై ఎస్పీతో మాట్లాడారు. వైన్ షాపులు ఉన్న ప్రాంతాల్లో పబ్లిక్‌కు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలన్నారు. వీటన్నింటిపై ప్రణాళిక తయారుచేసుకొని పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. త్వరలో మరోసారి సమావేశమై పురోగతిపై చర్చిద్దామని మంత్రి టి.జి భరత్ చెప్పారు. నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించడమే ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో డిటిసి శాంతకుమారి పాల్గొన్నారు.

# మోడీని ఎదిరించగల మొనగాడు రాహుల్ గాంధీ

## మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు




కర్నూలు(విజయసారథి):ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి ఆరోపణల బండారాన్ని బయట పెట్టి దేశ ప్రజల పక్షాన నిలబడ్డ మొనగాడు రాహుల్ గాంధీ అని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరులు సమావేశంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ అవినీతిపరుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ పైన విమర్శలు చేసే ముందు గతాన్ని గుర్తు చేసుకోవాలని సుధాకర్ బాబు ఎద్దేవా చేశారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీ పాలన కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ మోడీ అవినీతి బండారాన్ని బయట పెట్టి దేశ ప్రజల పక్షాన నిలబడుతుంటే, నీలాగా తాడేపల్లి, బెంగళూరు ప్యాలెస్ లలో దాక్కోలేదని, ఒకటిన్నర సంవత్సరం అవుతున్న మోడీ గురించి మాట్లాడానికి ధైర్యం లేని నీవు రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతావా అని ఎద్దేవా చేశారు. కూటమి నాయకులే ఈవీఎంల వల్ల గెలిచామని చెప్పుకుంటున్నారని అయినా జగన్ కు వారిని ఎదిరించే సత్తా లేదని మోడీని వ్యతిరేకిస్తే మరుసటి రోజు జైల్లో ఉంటాడని బెయిల్ రద్దు చేయిస్తారనే భయమని తెలియజేశారు. ఒక సందర్భంలో చంద్రబాబు నాయుడు కూడా మోడీని ధైర్యంగా విమర్శించారని ఆ ధైర్యం కూడా జగన్ మోహన్ రెడ్డి కి లేదని, మోడీని విమర్శించకుండా ఉండటానికి కారణమేమిటని, ప్రజల కోసం ప్రజల పక్షాన రాహుల్ గాంధీ పోరాడుతున్నారని రాహుల్ గాంధీ గారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అంది వచ్చిన ప్రధాని పదవినే తృణప్రాయంగా తిరస్కరించి ప్రజాస్వామ్య బద్ధంగా ప్రధాని కావాలన్నది ఆయన ఆశయమని, రాహుల్ గాంధీ అడుగుజాడల్లో కాంగ్రెస్ కార్యకర్తలు నడుస్తున్నారని మోడీని విమర్శించే మొనగాడు రాహుల్ గాంధీ మాత్రమే అని రాహుల్ గాంధీ పైన విమర్శలు చేస్తే మీ బండారం బయట పెట్టవలసి వస్తుందని విమర్శించారు. అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ మా జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ, మాణిక్యం ఠాగూర్ ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే ముందు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఎన్నో ప్రాజెక్టులు కట్టిందని, శ్రీమతి ఇందిరాగాంధీ గరీబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని కాంగ్రెస్ కు అజెండా లేదని చెప్పడానికి నీకు సిగ్గులేదా అని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని ప్రశ్నించారు. మీ వైసీపీ అజెండా లిక్కర్ మాఫియా, ఇసుక దందా, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పథకాలను రద్దు చేయడమే మీ ఏజెండా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తిన్నింటి వాసాలు లెక్కిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

# రావి ఆకుపై భారతదేశ పటంలో త్రివర్ణ పతాకం



ఆదోని(విజయసారథి):స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కార్వన్ పేట లో నివాసముంటున్న చెన్నప్ప పార్వతీల మూడవ కుమారుడు నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల 8వ తరగతి డి విభాగం లో చదువుతున్న విద్యార్థి జి. భరత్ కుమార్ రావి ఆకుపై భారత దేశ చిత్ర పటం అందులో మన జాతీయ జెండా ఆకృతిని తయారుచేసి అబ్బురపరిచాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి భరత్ కుమార్ ను డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎన్. కీర ను ప్రత్యేకంగా అభినందించారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది: బాలకృష్ణ

అమరావతి,ఆగస్ట్14: గతంలో పులివెందుల ఎన్నికలు అప్రజాస్వామ్యంగా జరిగాయని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయన్నారు. పులివెందుల ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని.. వారు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటు-హక్కును ధైర్యంగా వినియోగించుకున్నారన్నారు. గతంలో నామినేషన్ వేయడానికి నాయకులు కూడా భయపడే పరిస్థితి ఉందన్నారు. ఈసారి మాత్రం స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని వివరించారు


## ప్రజలు తొలిసారి ధైర్యంగా ఓటేశారు: బిటెక్ రవి

కడప,ఆగస్ట్14: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో తెదేపా విజయంపై ఆ పార్టీ నేత బీటెక్ రవి స్పందించారు. గతంలో పులివెందులలో ధైర్యంగా ఓట్లు- వేసే పరిస్థితులు లేవన్నారు. ధైర్యంగా ఓటు- వేసేందుకు ఏర్పాట్లు చేస్తామని తాము ప్రజలకు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. గతంలో పోలింగ్ కేంద్రాలకు రానీయకుండా చేశారు. ఇవాళ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓట్లు- వేశారు. జగన్‌కు బుద్ధి చెప్పాలనే ప్రజల ఆలోచన, తెదేపా అమలుచేసిన పథకాలే పార్టీ విజయానికి దోహదం చేశాయని బీటెక్ రవి అన్నారు.

# 16 ననే శ్రీకృష్ణాష్టమి పర్వదినం

## పండితుల నిర్ణయం

తిరుమల,ఆగస్ట్14: శ్రీ కృష్ణజన్మాష్టమి ఎప్పుడు జరుపుకోవాలి.. ఆగష్టు 15 శుక్రవారమా - లేక ఆగష్టు 16 శనివారమా అన్నచర్చ ఇప్పుడు మళ్లీ మొదలయ్యింది. అష్టమి తిథి ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ ఉంది శ్రీ కృష్ణ జన్మాష్టమి..ఎప్పుడు జరుపుకోవాలి!.. పండితులు ఏమంటున్నానే విషయంలో కూడా సందిగ్ధం ఉంది. అయితే పండుగలన్నీ తిథులను పరిగణలోకి తీసుకునే నిర్ణయిస్తారు. ఏ రోజు సూర్యోదయానికి తిథి ఉంటే ఆ రోజునే పరిగణలోకి తీసుకుంటారు...అయితే కొన్ని పండుగల విషయంలో రోజంతా తిథి ఉండడం ప్రధానంగా భావిస్తారు. ఈ సారి కృష్ణాష్టమి విషయంలో ఆగష్టు 16 శనివారమే పండుగ అని పండితులు నిర్ణయించారు. అయితే ఆరోజు సూర్యోదయం తర్వాత అష్టమి తిథి వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం కృష్ణాష్టమి తిథి ఆగస్టు 15 రాత్రి 11:49 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 16 రాత్రి 09:34 గంటలకు ముగుస్తుంది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 16వ తేదీన కృష్ణ జన్మాష్టమిని జరుపు కోనున్నారు. సాధారణంగా జన్మతిథి



జరుపుకున్నప్పుడు సూర్యోదయానికి తిథి ఉండేలా చూసుకుంటారు. నక్షత్రం ఓ రోజు అటు ఇటుగా ఉన్నప్పటికీ తిథిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. అందుకే ఆగష్టు 16 శుక్రవారం సూర్యోదయం సమయంలో అష్టమి తిథి ఉండడంతో ఆ రోజే కృష్ణాష్టమి అని పండితులు నిర్ణయించారు. శ్రావణమాసంలో అమావాస్య ముందువచ్చే అష్టమి రోజు అర్ధరాత్రి జన్మించిన చిన్ని కృష్ణుడు..మర్నాడు సూర్యోదయానికి గోకులంలో నందుడి ఇంట్లో యశోధ దగ్గరకు చేరుకున్నాడు. ఈ తిథి ఆధారంగానే కృష్ణాష్టమిని జరుపుకుంటారు. అయితే వైష్ణవాలయాల్లో మాత్రం అష్టమి తిథితో పాటు,రోహిణీ నక్షత్రం కూడా ఉండాలని అంటారు. అందుకే ప్రధాన వైష్ణవాలయాలతో పాటు, వైష్ణవ సంప్రదాయకులు అంతా సెప్టెంబర్‌లో గోకులాష్టమిని జరుపుకోబోతున్నారు.

# దొంగ ఓట్లతో గెలవడం గెలుపేనా

## అసలు ఓటర్లు ఇక్కడ ఓటే వేయలేదు

## పులివెందుల ఫలితంపై అవినాశ్ రెడ్డి

పులివెందుల,ఆగస్ట్14: పులివెందుల జడ్పీటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి లతారెడ్డి దొంగ ఓట్లు వేసుకుని గెలిస్తే అది గెలుపేనా? అని వైఎస్సార్ సిపి ఎంపి అవినాష్ రెడ్డి ప్రశ్నించారు. అసలు ఈ ఎన్నికలో నిజమైన ఓటర్లు పోలింగ్ బూత్ లకే రాలేదని, టిడిపి నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు- వేసుకున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ.. 'అసలు దీన్ని ఎలక్షన్ అంటారా?.. ఇంకేమైనా అంటారా?. మీరు గెలిచామని మీరు (టిడిపినేతలు) అనుకోవాల్సిందే తప్ప ప్రజలు అనుకునే అవకాశమే లేదు.

# పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల విజయంపై టీడీపీ నేతల హర్షం..

మెదటిపేజీ తరువాయి...

వైసీపీ అభ్యర్థి కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారంటే.. ప్రజలు జగన్‌పై ఎంత కసిగా ఉన్నారో అర్థమవుతోందని చురకలు పెట్టారు. ఇది వైసీపీ ఓటమి కాదు.. జగన్ అహంకారానికి చెంపదెబ్బ అని ఘాటుగా విమర్శించారు. అవినీతి, అణచివేత, అరాచకానికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు ఈ విజయమని స్పష్టం చేశారు. మీ అరాచక నాయకత్వానికి ప్రజలు గుడ్‌బై చెప్పారు.. బైబై జగన్.. అని ఆయన ఎద్దేవా చేశారు.

మంత్రి నారాయణ..పులివెందులలో అభివృద్ధి, సంక్షేమం గెలిచిందని పురపాలక శాఖ మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికల విజయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటర్లు వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారని తెలిసి, ప్రణాళిక ప్రకారం అడ్డుకోవాలని చూశారని ఆరోపించారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ ఫలితాలతో జగన్ కు కనువిప్పు కలగాలని హితవు పలికారు. వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదంటే ఆ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని నారాయణ విమర్శించారు.

మంత్రి డోలా.....పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలో టీడీపీ విజయంపై మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడారు. పులివెందుల ఫలితాలు ముందే తెలిసే జగన్ పిచ్చిపట్టినట్లు ప్రవర్తించాడని విమర్శించారు. సొంత ఊరిలో ప్రజలు డిపాజిట్లు లేకుండా ఓడించారంటే జగన్ ఎంత అరాచకవాదో అర్థమవుతోందని తెలిపారు. ఓడిపోయినా.. ప్రజల గొంతులు కోస్తామంటూ కార్యకర్తల్ని రెచ్చిగొడుతున్నారని విమర్శించారు. జగన్ ప్రవర్తనే అతన్ని పతనం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికతో పులివెందులలో వైసీపీ కూసాలు కదిలాయని అన్నారు. 4 దశాబ్దాల తర్వాత పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పుకొచ్చారు. ఇన్నాళ్లూ.. అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్యాలతో వైఎస్ కుటుంబం పులివెందులలో గెలుస్తోందని, ఇక నుంచి పులివెందులలో రౌడీ రాజకీయాలు చెల్లవని వార్నింగ్ ఇచ్చారు.

# ప్రజాస్వామ్యం గురించి మీరు మాట్లాడడమా?

మెదటిపేజీ తరువాయి...

కొన్ని వేల పేపర్ లు ప్రింట్ చేసే మెషీన్ ఇది.. ఆటోమేటిక్ మెషీన్ పనిచేస్తుంది. తక్కువ స్థలం లో మెషిన్ పెట్టుకోవచ్చు. దీనితో పాటు- కర్నూలులో ఒకటి.. విజయవాడ లో ఒకటి.. ప్రభుత్వ ముద్రణ చేసే ప్రెస్ లు ఉన్నాయి.. అవి తప్పుపట్టు ఉన్నాయి. వాటిని కూడా రెనోవేట్ చేస్తాం అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కేవలం 75 రోజులు పనిదినాలు మాత్రమే నడిచాయి.. భారతదేశంలో ప్రతి అసెంబ్లీ తక్కువలో తక్కువ 60 రోజులు జరగాలి అని పాట్నాలో తీర్మానించాం.. కొత్త ప్రభుత్వంలో ఇప్పటికీ 31 రోజులు సమావేశాలు జరిగాయని తెలిపారు. పులివెందులలో ఓడారని జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు చేశారని ఆరోపించారు. నామినేషన్లు కూడా వేయనీయ కుండా పాలించారని చెప్పారు. పులివెందుల ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిది? ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు బాధాకరం. ప్రజాస్వామ్యవాదులంతా ఆ వ్యాఖ్యలను ఖండించాలి. సెప్టెంబర్ 17 లేదా 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. జగన్, వైకాపా నేతలు ఇకనైనా అసెంబ్లీకి రావాలి. సమస్యలు అడగాల్సిన బాధ్యత ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వస్తారో? రారో ముందే స్పష్టత ఇవ్వాలి. వైకాపా అసెంబ్లీకి రాకుండా ప్రశ్నలు ఎందుకు వేస్తోంది? ప్రశ్నలు అడిగి సభకు రాకుండా సమయాన్ని వృథా చేస్తోంది. అసెంబ్లీకి రాకుండా ప్రశ్నోత్తరాలకు ప్రశ్నలు పంపుతామంటే కుదరదు. వస్తామంటే వైకాపాకు 2 ప్రశ్నలు కేటాయిస్తాం.

# బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

మెదటిపేజీ తరువాయి...

విశాఖపట్నం,ఆగస్ట్14: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారి వెల్లడించారు. శుక్రవారం ఇది మరింత బలపడి సుస్పష్ట అల్ప పీడనంగా మారే అవకాశం ఉందన్నారు. గురువారం విశాఖపట్నంలో విలేకర్లతో మాట్లాడుతూ.. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం కొనసాగుతోందన్నారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తరాంధ్ర - ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. రాగల వారం రోజుల పాటు- రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల పడవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో సముద్ర తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. దీంతో సముద్రంలో వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు ఆయన సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, మచిలీపట్నం, గంగవరం, కాకినాడ ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీరు పెరుగుతోంది. ప్రస్తుత ఇన్, ఔట్ ఎ÷-లో 5,52,640 క్యూసెక్కులుగా ఉంది. మరి కాసేపట్లో 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. అయితే కృష్ణానదికి వరద పోటు- ఎత్తడంతో.. ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఏ సమయంలోనైనా.. అత్యవసర సహాయం కోసం 112, 1070 నెంబర్లను సంప్రదించాలని కోరింది. ఇక కృష్ణానదిలో ప్రయాణించడం కానీ.. ఈతకు వెళ్ళడం.. చేపలు పట్టడం వంటి పనులు చేయవద్దని ప్రజలకు వివరించింది. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com